జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | ఆదివారం 23 నవంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



## సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోంది

- 1969లో మహిళల కోసం సంక్షేమ కార్యక్రమాలు ఆరంభం
- నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు
- దీన్ని అందరూ పాటించాలి
- సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఘన స్వాగతం పలికిన సీఎం

**పుట్టపర్తి**

సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వెల్లడించారు. సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు ఆమె శనివారం పుట్టపర్తి వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. 1969లో మహిళల కోసం సంక్షేమ కార్యక్రమాలు ఆరంభం చేశారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. సత్యసాయి బాబా జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం నా మహద్భాగ్యం. మానన - మిగతా3లో

# రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి

- అరటి, పత్తి, మొక్కజొన్న పంటలపై సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- అరటి రైతులను ఆదుకునేందుకు ముంబైకి రైల్వే వ్యాగన్లు
- పత్తి, మొక్కజొన్న రైతుల సమస్యలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- ధరల స్థిరీకరణ నిధితో మొక్కజొన్న కొనుగోలుకు చర్యలు
- రంగుమారిన పత్తిని కూడా కొనాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు
- కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచన



**అమరావతి**

రాష్ట్రంలో అరటి, పత్తి, మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. ధరల పతనం, కొనుగోళ్లలో జాప్యం వంటి అంశాలపై ఆయన అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించి, రైతులను ఆదుకునేందుకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రాయలసీమ అరటి రైతులు, రాష్ట్రవ్యాప్తంగా పత్తి, మొక్కజొన్న రైతులు నష్టపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాయలసీమలో సుమారు 40 వేల హెక్టార్లలో పండుతున్న అరటికి సరైన ధర లభించకపోవడంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. డిసెంబరు మొదటి వారం నుంచి ధరలు పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్పగా, అప్పటివరకు రైతులను నష్టపోనివ్వకూడదని సీఎం స్పష్టం చేశారు. రాయలసీమ అరటిని ముంబై, కలకత్తా వంటి ప్రధాన మార్కెట్లకు రైల్వే వ్యాగన్ల ద్వారా తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఇందుకు ఓ ఏజెన్సీ ముందుకు వచ్చిందని అధికారులు తెలపగా, రవాణాకు పటిష్టమైన - మిగతా3లో



## ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

- జీ20 వేదికగా ప్రధాని మోదీ 4 కీలక ప్రతిపాదనలు..
- జీ20 సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగం
- సాంప్రదాయ విజ్ఞానం కోసం 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ' ఏర్పాటుకు సూచన
- ఆఫ్రికాలో 10 లక్షల మంది శిక్షకుల తయారీకి ప్రత్యేక కార్యక్రమం
- డ్రగ్స్-టెర్రర్ నెట్‌వర్క్‌పై ఉమ్మడి పోరుకు ప్రపంచ దేశాలకు పిలుపు
- ఆరోగ్య అత్యవసర సేవల కోసం గ్లోబల్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటుకు ప్రతిపాదన



## రంగంలోకి ఖర్గే

- మంత్రి పదవులపై సిద్ధూ, డికే వర్గాల మొండి పట్టు..
- సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు.
- క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలి

## సత్యసాయి చెప్పిన సూత్రాలు..
# ప్రపంచానికి శాంతి మంత్రాలు

%-% ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది

%-% ఉమ్మడి ఏపీలో తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని బాబా భావించారు

%-% సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో సీఎం చంద్రబాబు



**పుట్టపర్తి**

సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి శనివారం సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో పాల్గొనేందుకు పుట్టపర్తి వచ్చారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.లవ్ ఆల్..సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరిని నొప్పించకూడదు అనేది శ్రీ సత్యసాయిబాబా సిద్ధాంతం. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేది సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలు. ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో ప్రజలకు తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది. తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న - మిగతా3లో



## 'అసత్యాలు, వదంతులతో భక్తుల విశ్వాసాలను దెబ్బతీయొద్దు

- ఆ వార్తలు తప్పుడు ప్రచారమే తప్ప నిజం కావు
- "శాస్త్రీయ ఆధారాలతో విచారణ జరగాలి
- కానీ మీడియా లీకులు, రాజకీయ ప్రచారాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి"
- మొదట వెజిటబుల్ ఫ్యాట్ కలిపారు అంటూ ఆరోపణలు చేశారు
- తర్వాత జంతువుల కొవ్వు వాడారనే ఆరోపణగా మార్చారు

**విజయవాడ**

తిరుమల లడ్డూలో 2019 నుండి 2024 వరకు నకిలీ నెయ్యి వాడారన్న వార్తలను మాజీ టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆ వార్తలు తప్పుడు ప్రచారమే తప్ప నిజం కావన్నారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఏమన్నారంటే...లడ్డూ విషయం పై జరుగుతున్న %వాxు% విచారణకు పూర్తిగా - మిగతా3లో



## సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ

- నితీశ్ కుమార్‌ను పక్కకు తప్పిస్తున్నారంటున్న విపక్షాలు
- సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగింతను స్వాగతించిన జేడీయూ నేతలు
- ముఖ్యమంత్రిని, జేడీయూను అణిచివేసేందుకేనంటున్న విపక్షాలు
- రాష్ట్రాన్ని బీజేపీ నియంత్రణలోకి తీసుకుందంటున్న కాంగ్రెస్, ఆర్జేడీ

# ప్రపంచ అభివృద్ధికి కొత్త దారి!

దక్షిణాఫ్రికాలోని జొహాన్నెస్‌బర్గ్‌లో శనివారం ప్రారంభమైన జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సదస్సులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రపంచానికి సరికొత్త మార్గాన్ని నిర్దేశించారు. ప్రారంభ సెషన్‌లో ప్రసంగించిన ఆయన.. ప్రపంచ అభివృద్ధి ప్రమాణాలను పునఃపరిశీలించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సమ్మిళిత, సుస్థిర వృద్ధి లక్ష్యంగా పలు కీలకమైన, వినూత్నమైన నాలుగు కార్యక్రమాలను ప్రతిపాదిం చారు. ఆఫ్రికా ఖండం తొలిసారిగా జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇస్తున్న తరుణంలో, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇవ్వడానికి ఇదే సరైన సమయమని ఆయన అభిప్రాయపడ్డారు. 'సమ్మిళిత, సుస్థిర ఆర్థిక వృద్ధి' అనే అంశంపై జరిగిన ఈ సెషన్‌లో మోదీ మాట్లాడుతూ, భారతదేశపు ప్రాచీన నాగరికతా విలువలు, ముఖ్యంగా ఏకాత్మ మానవతావాదం ప్రపంచానికి ఒక మార్గాన్ని చూపగలవని అన్నారు. అనంతరం తన ప్రసంగంలోని ముఖ్యాంశాలను 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు.




**నాలుగు ప్రతిపాదనలు ఇవే...!**

ప్రపంచ అభివృద్ధికి సంబంధించి నాలుగు వినూత్నమైన ప్రతిపాదనలను ఆయన ప్రపంచ దేశాల ముందు ఉంచారు. ప్రపంచ అభివృద్ధి పారామీటర్లను పునఃసమీక్షించి, సమ్మిళిత, సుస్థిర వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఇదేనని మోదీ పిలుపునిచ్చారు. మొదటి ప్రతిపాదనగా, జీ20 ఆధ్వర్యంలో 'గ్లోబల్ ట్రెడిషనల్ నాలెడ్జ్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. పర్యావరణ అనుకూల, సాంస్కృతిక జీవన విధానాలను పరిరక్షించే సాంప్రదాయ విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ఇది ఉపయోగ పడుతుందని వివరించారు. దీనికి భారతీయ విజ్ఞాన వ్యవస్థ ప్రాతిపదికగా నిలుస్తుందని తెలిపారు. రెండో కీలక ప్రతిపాదనగా, ఆఫ్రికా అభివృద్ధికి 'జీ20-ఆఫ్రికా స్కిల్స్ మల్టిప్లయర్ ఇనిషియేటివ్'ను ప్రధాని ప్రకటించారు. ఈ కార్యక్రమం ద్వారా రాబోయే దశాబ్దంలో ఆఫ్రికాలో 10 లక్షల మంది సర్టిఫైడ్ శిక్షకులను తయారు చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ప్రపంచ పురోగతికి ఆఫ్రికా అభివృద్ధి చాలా కీలకమని ఆయన స్పష్టం చేశారు. అలాగే, డ్రగ్స్-టెర్రర్ సంబంధాలను ఎదుర్కోవడంపై మరో ముఖ్యమైన ప్రతిపాదన చేశారు. ఫెంటానిల్ వంటి ప్రమాదకరమైన సింథటిక్ డ్రగ్స్ వ్యాప్తిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడానికి, ఉగ్రవాదానికి నిధులు అంద కుండా చేయడానికి జీ20 దేశాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. చివరగా, 'జీ20 గ్లోబల్ హెల్త్‌కేర్ రెస్పాన్స్ టీమ్'ను ఏర్పాటు చేయాలని మోదీ సూచించారు. ఆరోగ్య అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో వేగంగా స్పందించేందుకు జీ20 దేశాల వైద్య నిపుణులతో ఈ బృందాలను సిద్ధంగా ఉంచాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# సామ్రాట్ చౌదరికి కీలక హోంశాఖ...

బీహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ దాదాపు 20 ఏళ్లుగా తన ఆధీనంలో ఉంచుకున్న హోంశాఖను తొలిసారిగా ఉప ముఖ్యమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే సామ్రాట్ చౌదరికి కేటాయించారు. ఈ నిర్ణయం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. హోంశాఖను బీజేపీ నాయకుడికి అప్పగించడంపై ప్రతిపక్ష ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు విమర్శలు గుప్పిస్తున్నాయి. నితీశ్ కుమార్ రెండు దశాబ్దాలలో మొదటిసారిగా ఈ కీలక శాఖను మరొకరికి అప్పగించడం గమనార్హం. హోంశాఖ బీజేపీ నాయకుడి చేతికి వెళ్లడంతో, కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర వ్యవహారాలను మరింతగా నియంత్రిస్తుందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ అప్పగించడం సముచితమైన నిర్ణయమని, ఆయన సమర్థుడని జేడీయూ నేత, మంత్రి అశోక్ చౌదరి అన్నారు. ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను సమన్వయం చేసుకుని ముందుకు సాగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. నితీశ్ కుమార్ ఎంతో ఆలోచించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు.



**ముఖ్యమంత్రిని అణిచివేసేందుకే...**

ప్రతిపక్ష కూటమి మహాఘట్‌బంధన్‌లోని పార్టీలు మాత్రం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా విమర్శిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి హోంశాఖ ఇవ్వడం వెనుక జేడీయూను బలహీనపరచడం, ముఖ్యమంత్రిని అణిచివేయడం బీజేపీ లక్ష్యమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. సామ్రాట్ చౌదరికి కీలక శాఖను అప్పగించడమంటే నితీశ్ కుమార్‌ను క్రమంగా పక్కకు తప్పించడమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఆర్జేడీ అధికార ప్రతినిధి మృత్యుంజయ్ తివారి మాట్లాడుతూ, బీజేపీ నితీశ్ కుమార్‌ను కేవలం ముఖ్యమంత్రి కుర్చీలో మాత్రమే కూర్చుండబెట్టిందని, వాస్తవానికి పాలనను వారే చేస్తున్నారని ఆరోపించారు. హోంశాఖను సామ్రాట్ చౌదరికి అప్పగించడం ద్వారా ఇది స్పష్టమైందని ఆయన అన్నారు. నితీశ్ కుమార్ స్థానం ఇప్పుడు ప్రమాదంలో ఉందని, ఆయన పార్టీ కూడా పతనం అంచున ఉందని ఆయన హెచ్చరించారు. నితీశ్ కుమార్‌ను ఆయన సొంత ప్రభుత్వంలోనే పక్కకు నెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని కాంగ్రెస్ అధికార ప్రతినిధు సురేంద్ర రాజ్‌పుత్ ఆరోపించారు. తాజా చర్యల ద్వారా బీజేపీ బీహార్ మంత్రివర్గాన్ని తన నియంత్రణలోకి తీసుకుందని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా, బీహార్‌లో బీజేపీ చేతికి హోంశాఖ రావడంతో ఉత్తరప్రదేశ్ తరహా పాలనను కొందరు ఆశిస్తున్నారు.

# వీడిన క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ..

# ముగ్గురు అరెస్ట్, రూ.5.76 కోట్లు స్వాధీనం

**బెంగళూరు:** బ్యాంకు నుంచి డబ్బు తరలిస్తున్న క్యాష్ వ్యాన్ దోపిడీ మిస్టరీ వీడింది. దర్యాప్తు చేసిన పోలీసులు ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. దోచుకున్న రూ.7.11 కోట్లలో రూ.5.76 కోట్లు రికవరీ చేశారు. (%దీవఅస్త్రుశ్రీబతీబ ఝంష్ట్ర-ఝఅ ఎవఱర్%) కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన ఈ సంఘటన కలకలం రేపింది. నవంబర్ 18న మధ్యాహ్నం 12.48 గంటల సమయంలో ఒక బ్యాంకు బ్రాంచ్ నుంచి రూ.7.11 కోట్లు తరలిస్తున్న సీఎంఎస్ క్యాష్ వ్యాన్‌ను జయనగర్ డైరీ సర్కిల్ సమీపంలోని అశోక పిల్లర్ వద్ద కొందరు వ్యక్తులు అడ్డుకున్నారు. 'ప్రభుత్వ వాహనం' స్టిక్కర్ ఉన్న వాహనంలో వచ్చిన ఆ వ్యక్తులు ఆర్బీఐ అధికారులుగా నమ్మించారు. వ్యాన్ సిబ్బందిని గన్‌తో బెదిరించారు. డబ్బుకు సంబంధించిన పత్రాలను ధృవీకరించాల్సి ఉన్నదని పేర్కొన్నారు. సిబ్బందితోపాటు క్యాష్ బాక్సులను తమ వాహనంలోకి ఎక్కించారు. మార్గమధ్యలో వ్యాన్ సిబ్బందిని దించేసి రూ.7.11 కోట్ల డబ్బుతో పారిపోయారు. కాగా, బెంగళూరులో సంచలనం రేపిన ఈ సంఘటనపై దర్యాప్తు కోసం పోలీస్ బృందాలను ఏర్పాటు చేశారు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గోవాలో 30 మందికి పైగా అనుమానితులను విచారించారు. చివరకు సీఎంఎస్ సంస్థకు చెందిన వారే ఈ దోపిడీకి పాల్పడినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. ఆ కంపెనీ వాహనాల కదలికలకు బాధ్యత వహించే ఇన్‌ఛార్జ్, ఆ సంస్థ ఆపరేషన్స్ గురించి బాగా తెలిసిన మాజీ ఉద్యోగి, గ్రౌండ్ సపోర్ట్, ఇంటెలిజెన్స్ సమాచారం ఇచ్చిన గోవిందపుర పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీస్ కానిస్టేబుల్‌ను అరెస్ట్ చేశారు. సీఎంఎస్ సంస్థ లాజిస్టిక్స్ హ్యాండ్లర్లు, స్పాటర్లు, డబ్బు తరలింపుదారులతో సహా 6 నుంచి 8 మంది వ్యక్తులు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మరోవైపు క్యాష్ వ్యాన్ దోపిడీ కోసం ఈ ముఠా మూడు నెలలుగా ప్లాన్ చేసి రెక్కీ నిర్వహించిందని బెంగళూరు పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. రూ.5.76 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టైన ముగ్గురు నిందితులు బెంగళూరుకు చెందినవారని అన్నారు. ఇది తీవ్రమైన కేసు అని తెలిపారు. ఇలాంటిది మళ్లీ జరుగకుండా ఉండేందుకు సీఎంఎస్ కంపెనీ అధిపతులను పిలిచినట్లు చెప్పారు. ఆర్బీఐ మార్గదర్శకాల ఉల్లంఘన, భద్రతా లోపాల గురించి వారితో చర్చించినట్లు వివరించారు. 60 గంటల్లో కేసు ఛేదించిన బెంగళూరు పోలీస్ బృందానికి రూ. 5 లక్షల నగదు బహుమతిని పోలీస్ కమిషనర్ అందజేశారు.




# మొన్న అలా! ఇవాళ ఇలా!!

సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాను గవర్నరు, రాష్ట్రపతి విధుల్లో వేలు పెట్టేది లేదని పరోక్షంగానైనా స్పష్టంగానే తెలియబర్చింది. రాష్ట్రపతి రిఫరెన్స్ ద్వారా అడిగిన ప్రశ్నలకు ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్ తన అభిప్రాయాల్ని ఏకగ్రీవంగా వెలిబుచ్చింది. కొండొకచో కార్యనిర్వాహక వ్యవస్థ అధికారాన్నీ, వాదననూ బలపర్చింది. శాసన వ్యవస్థకు, కార్య నిర్వాహక వ్యవస్థకు నడుమ ఏర్పడగల వివాదానికి 'మీరూ మీరే చూసుకోండి గానీ నన్ను ఇన్వాల్వ్ చేయొద్దు' అన్న తరహాలో జవాబులిచ్చింది. ఈమధ్య గవర్నర్, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వివాదాలు ఎక్కువవుతున్నాయి. కేంద్రంలో ఒక పార్టీ ప్రభుత్వం, రాష్ట్రంలో తస్మదీయ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాంటి వివాదాలు వస్తున్నాయి. రాష్ట్ర శాసన సభ ఆమోదించిన బిల్లు గవర్నర్ సంతకం పెడితేనే చట్టంగా మారుతుంది. ఆయన సంతకం పెట్టాలి, లేదా తిప్పి పంపాలి లేదా రాష్ట్రపతి అభిప్రాయాన్ని కోరుతూ పంపాలి. ఇలా ఏదో ఒక నిర్ణయం ఎప్పటిలోగా తీసుకోవాలన్నది రాజ్యాంగం చెప్పలేదు. అది ఆధారం చేసుకొని కొంతమంది గవర్నర్లు ఎటూ తేల్చకుండా తీవ్ర జాప్యం చేస్తున్నారు. దాని వల్ల ప్రజలెన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తాను చట్టాన్ని అందివ్వలేని స్థితిలో పడుతుంది. ఇలాంటి కేసుల్లో గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది ఏమంటే మరీ జాప్యం చేసిన బిల్లుల్ని ఆటోమేటిక్‌గా ఆమోదం పొందినట్లు అనుకోవాలని! అయితే ఇప్పుడు అదే సుప్రీం కోర్టు అలా ఆటోమేటిక్ ఆమోదం (డీమ్డ్ అస్సెంట్) అన్నది రాజ్యాంగ బద్ధం కాదంది. అలాగే రాష్ట్రపతి, గవర్నర్ నిర్ణయం తీసుకోవడంపై ఎలాంటి గడువూ లేదంది. పైగా వారి నిర్ణయాలు న్యాయ సమీక్షకు అతీతం అని కూడా అభిప్రాయ పడింది. అయితే బిల్లులపై జాప్యం చెయ్యడం అన్యాయమని తోస్తే వాటిపై కాల పరిమితి పెట్టే అవకాశం కోర్టు తీసుకుంటుందని చెప్పింది. స్థూలంగా రాష్ట్రపతి, గవర్నర్ల అధికారాల పట్ల, కేంద్రం వాదన పట్ల సానుకూల ధోరణితో ఉంది తీర్పు.



## రంగంలోకి ఖర్గే



కర్ణాటకలో సీఎం మార్పుపై గత కొన్నాళ్లుగా సాగిన ఉత్కంఠకు తాత్కాలికంగా తెరపడినప్పటికీ.. ఇప్పుడు మరో కొత్త వివాదం మొదలైంది. సిద్ధూ క్యాబినెట్‌లో బెర్తులపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదరడం లేదు. కీలకమైన బెర్తుల కోసం రెండు వర్గాలు మొండిపట్టుతో ఉన్నాయి. దాంతో కాంగ్రెస్ పార్టీ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రంగంలోకి దిగాల్సి వచ్చింది. సీఎం మార్పుపై ఉత్కంఠ వీడటంతో డీకే వర్గం ఎమ్మెల్యేలు అధిష్ఠానాన్ని కలువకుండా మీరు ఆపుతారా..? అన్న ప్రశ్నకు డీకే బదులిచ్చారు. తాను ఆపనని కరాఖండిగా చెప్పారు. అంతేగాక సీఎం సిద్ధరామయ్యకు గుడ్‌లక్ చెప్పారు. 'సిద్ధరామయ్య ఐదేళ్లు సీఎంగా కొనసాగాలి, గుడ్‌లక్' అని పేర్కొన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య పార్టీ చీఫ్ ఖర్గేకు లేఖ రాశారు. క్యాబినెట్ బెర్తుల విషయంలో కన్ఫ్యూజన్‌కు తెరదించేందుకు అధిష్ఠానం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఖర్గే బెంగళూరుకు చేరుకుని సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు

## 'ఎస్ఐఆర్ కోసం ఇంకెంత మంది చావాలి'

## పోల్ అధికారిణి ఆత్మహత్యపై బెంగాల్ సీఎం



పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పని ఒత్తిడిని తట్టుకోలేక మరో అధికారిణి ఆత్మహత్యకు పాల్పడటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జి స్పందించారు. 'ఇంకెంత మంది ఎన్నికల అధికారులు చనిపోవాలి..' అని కేంద్ర ఎన్నికల సంఘాన్ని, ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నదియా జిల్లా శాస్త్రితలాలోని కృష్ణనగర్‌లో ఎస్ఐఆర్ పని ఒత్తిడిని తట్టుకోలేక రింకు తరఫ్‌దార్ అనే మహిళా అధికారిణి ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ మేరకు రెండు పేజీల సూసైడ్ నోట్ కూడా రాశారు. గత బుధవారం కూడా ఇదే కారణంతో మరో మహిళా అధికారిణి కూడా ఆత్మహత్య చేసుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం మమతాబెనర్జి స్పందించారు. ఒక పద్ధతి అనేది లేకుండా రాష్ట్రంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టడం అధికారులపై పనిభారం పెంచుతోందని మమతాబెనర్జి మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్నికల సంఘం తన ప్రయత్నాన్ని మానుకోకపోతే మరింత మంది అధికారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉన్నదని హెచ్చరించారు. కేంద్రం వెంటనే తన నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

## దాదాపు రెండు దశాబ్దాల జ్ఞాపకం

## అసలా విమానం ఉన్నట్టే తెలియదు!




ఎయిరిండియాలో ఒక వింత సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒక పాత బోయింగ్ 737-200 కార్గో విమానాన్ని 13 ఏళ్లుగా అసలు అలాంటి ఒక విమానం ఉందన్న విషయాన్నే మర్చిపోయింది. గత వారమే దీన్ని విక్రయించింది. మరి గత దశాబ్దంన్నర కాలంగా పట్టించుకోకుండా వదిలేసిన విమానం గురించి ఎలా తెలిసింది? ఎలా విక్రయించింది? "పాత విమానాలను అలా వదిలేయడం అసాధారణం కానప్పటికీ,ఇటీవలి దాకా ఇలాంటి విమానం ఒకటి ఉందీ అనేది తెలియదు! కాలక్రమేణా, అది జ్ఞాపకంగా మిగిలిపోయింది. కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో ఉన్న దీని గురించి చెప్పి, దానిని తీసివేయమని అడిగినప్పుడు మాత్రమే వెలుగులోకి వచ్చింది! నిజంగా అది మనదేనా ధృవీకరించిన తర్వాత, విక్రయించాం అని ఎయిరిఇండియా సీఈవో కాంప్‌బెల్ విల్సన్ సిబ్బందికి పంపిన సందేశంలో చెప్పారు. గత 13 ఏళ్ల కోల్‌కతా విమానాశ్రయంలోని రిమోట్ పార్కింగ్ బేలో అలా పడి ఉంది. గత 13 ఏళ్లకు పైగా దీని ఉనికిని మరచిపోయింది సంస్థ ప్రైవేటీకరణ తర్వాత దాదాపు మూడు సంవత్సరాల తర్వాత కార్గో విమానం బయటపడింది, అధికారులు టాటా గ్రూప్ కంపెనీని కోల్‌కతా విమానాశ్రయ ప్రాంగణం నుండి దానిని తీసివేయమని కోరారు. దీంతో ఈ విమానాన్ని సేల్ చేసింది ఎయిరిండియా. కాగా 2012లో తన కార్గో వ్యాపారాన్ని మూసివేసింది ఎయిరిండియా. గతంలో బోయింగ్ 737-200 కార్గో విమానాలను నిర్వహించింది. వ్యాపారాన్ని మూసి వేసిన నేపథ్యంలో ప్రస్తుతం కార్గో విమానాలను ఉపయోగించడం లేదు. విమాన ట్రాకింగ్ వెబ్‌సైట్ %జూశ్రీఖఅంజూశీవతీం.అవ్%లో అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం %ఓ-జుఎఎ% 43.2 సంవత్సరాల కంటే పాతది మరియు సెప్టెంబర్ 1982లో ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు డెలివరీ చేయబడింది. ఈ విమానాన్ని ఫిబ్రవరి 1998 లో అలయన్స్ ఎయిర్ లీజుకు తీసుకుంది. జూలై 2007లో ఇండియన్ ఎయిర్‌లైన్స్ సరుకు రవాణాకోసం దీన్ని ఉపయోగించారు. రెండు విమానయాన సంస్థల విలీనం తరువాత ఇది ఎయిరిండియాకు వచ్చింది.

# విశాఖలో స్థలాల కోసం అన్వేషణ

**విశాఖపట్టణం :** 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంతో దూసుకుపోతున్న కూటమి ప్రభుత్వం.. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించింది. ఈ మేరకు వివిధ కంపెనీలతో 613 ఎంవోయూలు కుదుర్చుకుంది. అందులో విశాఖ కేంద్రంగా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు రూ. లక్ష కోట్ల విలువగల 99 ఒప్పందాలు ఉన్నాయి. పెట్టుబడులు పెట్టడానికి ముందుకువచ్చిన కంపెనీలు.. పరిశ్రమల ఏర్పాటు చేసేందుకు భూములు సిద్ధం చేసి, విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోంది.తమది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమంటూ దూసుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇటీవల విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఆ మేరకు పెట్టుబడులు రాబట్టడంలో విజయం సాధించింది. ఈ సదస్సులో రూ. 13.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. మొత్తం 613 ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు. ఇందులో విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న సంస్థలకు సంబంధించి 99 ఒప్పందాలు ఉన్నాయి. వీటి ద్వారా రూ. 98,917 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అయితే కేవలం అవగాహన ఒప్పందాలతోనే సరిపెట్టకుండా.. వీలైనంత త్వరగా కార్యరూపం దాల్చేలా చర్యలు ప్రారంభించింది.విశాఖలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు సంబంధించి కుదిరిన ఎంవోయూలను అమలు చేసేలా ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఈ మేరకు ఇప్పటికే కార్యాచరణ రూపొందించామని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు (ఏపీఈడీబీ) సూచనల మేరకు.. ఆయా పరిశ్రమల



ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, విద్యుత్తు కనెక్షన్, నీటి సదుపాయాల కల్పన, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుకు తర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ మేరకు గురువారం జరిగిన మీడియా సమావేశంలో కలెక్టర్ వెల్లడించారు.పరిశ్రమల ఏర్పాటు కోసం 500 నుంచి 600 ఎకరాల భూములు ఇప్పటికే సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వీటికి అదనంగా 1200 ఎకరాలను విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ ( వీఎంఆర్‌డీఏ) ద్వారా సమీకరించేందుకు ప్రణాళిక చేస్తున్నామని వెల్లడించారు. మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సులో కుదిరిన ఒప్పందాల్లో.. అధిక శాతం ఐటీ, టూరిజం, డేటా సెంటర్లకు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని కలెక్టర్ చెప్పారు. ఇందులో 7 ఐటీ సంస్థలకు ఇప్పటికే భూమి పూజ కార్యక్రమాలు పూర్తి అయినట్లు వెల్లడించారు. కాగా, ఈ మొత్తం పెట్టుబడులు పూర్తి స్థాయిలో కార్యరూపం దాల్చితే.. 2,58,089 మందికి ఉద్యోగాలు లభించే అవకాశం కలుగుతుందని ఆయన చెప్పారు.మరోవైపు, విశాఖ సీఐఐ సదస్సుకు 60 దేశాల నుంచి 4,975 మంది ప్రతినిధులు వచ్చారు. వీరిలో అంతర్జాతీయ ప్రతినిధులు 640 మంది ఉండగా, దేశీయ ప్రతినిధులు 1135 మంది ఉన్నారు. 185 మంది దౌత్యవేత్తలతో పాటు ఎంవోయూల భాగస్వాములు 1,575 మంది సదస్సుకు హాజరయ్యారు. రెండ్రోజుల సదస్సులో 41 సెషన్లు నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 24 ద్వైపాక్షిక సమావేశాల్లో, 16 వ్యాపార సమావేశాల్లో పాల్గొన్నారు.

# రగులుతున్న అమరావతి

**విజయవాడ :** రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులు ఒక కమిటీగా ఏర్పడి ఈ మధ్యనే గుంటూరులో ఒక సమావేశం నిర్వహించారు. వారి మాటల్లో రాజధాని కోసం భూములు ఇచ్చి అధికారులతో మాటలు పడాల్సిన కర్మ పట్టిందే అన్న బాధ ఎక్కువగా కనిపించింది. చంద్రబాబుపై నమ్మకంతో 29 గ్రామాల ప్రజలు భూములు ఇస్తే తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రభుత్వం నత్త నడకన పనిచేస్తోంది అనేది వారి ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా సిఆర్డిఏ అధికారులు కలవడానికి నానా అగుచాట్లు పడవలసి వస్తుందని అధికారులు ఏమాత్రం విలువ ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు. నిజానికి 2019-24 మధ్య కాలంలో అమరావతిని పూర్తిగా పక్కన పెట్టేసిన జగన్ ప్రభుత్వంపై మొట్టమొదట ఉద్యమాలు చేసింది తామే అని దాని ఫలితంగా 2024 ఎన్నికల్లో కూటమి పెద్ద విజయం సాధించింది అనీ అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులు కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. అమరావతి రైతులు వినిపిస్తున్న ప్రధాన సమస్యలు ఇవి

1) గ్రామ కంఠం సమస్య-గెజిట్ నోటిఫికేషన్ ఆలస్యం

ప్రధానంగా అమరావతి రైతులు ఎదుర్కొంటున్న సమస్య అసలు రాజధాని బౌండరీస్ ఎక్కడని. ఇంతవరకు అమరావతి గెజిట్ నోటిఫికేషన్ రాకపోవడంతో రాజధాని ఎల్లలపై సందిగ్దత అలాగే కొనసాగుతుంది. అదిగాక గ్రామ కంఠాల సమస్య అలాగే నిలిచిపోయింది. నిజానికి ప్రభుత్వం, అధికారులు దృష్టి పెడితే పది పదిహేను రోజుల్లో ఈ సమస్యను పరిష్కరించవచ్చు. కానీ కూటమి వచ్చి ఏడాదిన్నర గడిచినా ఇప్పటికి సమస్య అలాగే ఉంది.

2) మహిళల్ని, చిన్న రైతులని అవమానిస్తున్నారు

అఖీఅం అధికారులు మహిళలు, చిన్నకారు రైతులతో మాట్లాడే విధానం అసలు బాలేదని రాజధాని కోసం భూములు ఇచ్చి ఉద్యమాలు చేసిన తమతో వారి వ్యవహార శైలి ఏమాత్రం బాగుండడం లేదనేది వారి ఆరోపణ. ముఖ్యమంత్రి చంద్రబాబుపై తమకు వ్యతిరేకత లేదని కానీ కింద ఉన్న నాయకులు అధికారులు తమ సమస్యలు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు.



3) భూములు ఇవ్వని పొలాల్లో ఇచ్చిన వారికి ప్లాట్లు

అమరావతికి 29 గ్రామాల ప్రజలు భూములు ఇవ్వగా ఆయా గ్రామాల్లో ఇంకా కొన్ని పొలాల భూ సమీకరణ జరగాల్సి ఉంది. భూములు ఇచ్చిన రైతులకు ఇంకా రిటర్నబుల్ ఫ్లాట్స్ ఇచ్చే విషయంలో పనులు నత్త నడకన సాగుతున్నాయి. అంతేకాకుండా ఇంకా భూములు ఇవ్వని 1250 ఎకరాల్లో రోడ్లు వేయడం కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. దానితో అక్కడ రైతులు కూడా ఆందోళన చేస్తున్నారు. ఈ వ్యవహారం అంతా గజిబిజిగా తయారైంది.

4) ఇప్పటికీ అమరావతి రైతులపై కేసులు అలానే ఉన్నాయి అలానే ఉన్నాయి

2019-24 మధ్య కాలంలో జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు రాజధానుల బిల్లుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన అమరావతి రైతుల ఏంఅ నాయకులపై నమోదు చేసిన కేసులు ఇప్పటికే అలాగే ఉన్నాయి. వీలైనంత త్వరగా తొలగించాలని రైతులు ఆందోళన చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడిచిపోయినా ఎన్నికల్లో ఇచ్చిన ఆ హామీ అలాగే ఉండిపోయింది.ప్రభుత్వం వచ్చిన కొత్తలో మున్సిపల్ మంత్రి నారాయణ కలిసి అమరావతి జేఏసీ 14 సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. అయితే వాటిలో నెరవేరింది మాత్రం కేవలం ఒక్కటే. అది రైతులు ఇచ్చిన భూములకు ఏడాది పొడవునా ఇచ్చే కౌలు. అలాగే అమరావతిలో ఉన్న అసైండ్ భూములకు సంబంధించి ఇచ్చే నష్ట పరిహారంపై ఇప్పట్లో ఏమి తేల్చలేదని స్పష్టత రైతులకు ఇచ్చేసింది ప్రభుత్వం. మిగిలిన 12 సమస్యలపై ప్రభుత్వం గానీ సిఆర్డిఏ అధికారులు కానీ ఏమి తేల్చకుండా ఉండడం వల్ల రైతుల నుంచి జేఏసీ నాయకులు పలు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు వాపోతున్నారు. ఈ నెలాఖరున మరోసారి సమావేశమై తమ తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని అమరావతి రైతుల ఏంఅ చెబుతోంది.

## గూగుల్ డేటా సెంటర్ కోసం అడుగులు

## 60 శాతం సేకరణ పూర్తి

**విశాఖపట్టణం :** విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రభుత్వం చాలా వేగంగా చర్యలు తీసుకుంటోంది. ఒప్పందం జరిగిన నెల రోజులు కాక ముందే భూసేకరణ పూర్తి చేస్తోంది. డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని భావించే భీమిలి నియోజకవర్గంలోని ఆనందపురం మండలం పరిధిలో రైతులతో చర్చిస్తోంది. అన్నదాత డిమాండ్ మేరకు పరిహారం పెంచింది. అందుకే దాదాపు 60శాతానికిపైగా రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. మిగిలిన వారిని కూడా ఒప్పించేందుకు ప్రజాప్రతినిధులు ఆ ప్రాంతంలో పర్యటిస్తున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చిన రైతుల ఖాతాల్లో నగదు జమ చేయనుంది ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటును ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకే ఎలాంటి అడ్డంకులు లేకుండా గూగుల్ డేటా సెంటర్‌ను వీలైనంత త్వరగా గ్రౌండింగ్ చేసేందుకు వేగంగా చర్యలు చేపడుతోంది. అన్నింటి కంటే ముఖ్యమైన భూసేకరణ ముమ్మరంగా చేస్తోంది. తుర్లవాడలో మూడు వందల ఎకరాలకుపైగా గూగుల్ సంస్థకు ఇవ్వబోతోంది. ఈ ప్రక్రియను సాఫీగా సాగేందుకు రైతులు డిమాండ్‌ల పరిష్కారానికి చర్యలు చేపట్టింది. వారు చెప్పినట్టుగా పరిహారం పెంచుతోంది. వారు చెప్పిన ఇతర విషయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామని చెబుతోంది. ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి ప్రభుత్వం భూములు సేకరిస్తోంది. తర్వాత ఏపీఐఐసీ నుంచి గూగుల్‌కు భూములు కేటాయిస్తారు. ఇప్పటి వరకు సేకరణ గుర్తించిన భూముల్లో 204 ఎకరాల వరకు డీపట్టా, రికార్డుల్లోకి చేరని శివాయ్ జమేదార్ భూములు ఉన్నాయి. ఇందులో డీ పట్టా భూములకు ఇరవై లక్షల పరిహారం అందజేస్తారు. రికార్డుల్లో లేని భూములకు పది లక్షల పరిహారం ఇస్తారు. వీటితోపాటు పట్టాలు ఉన్న రైతులకు ఇరవై సెంట్ల భూమిని, మూడు సెంట్ల ఇంటి స్థలాన్ని కూడా అదే ప్రాంతంలో కేటాయించేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. ఇంటి కోసం ఇచ్చే స్థలాన్ని ఐదు సెంట్లు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై ఆలోచన చేస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భూములు ఇచ్చేందుకు అంగీకరించి పత్రాలు అందజేసిన రైతులకు శనివారం నుంచి జమ చేయనుంది ప్రభుత్వం. మిగతా రైతులను ఒప్పించేందుకు గురువారం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అధికారులతో కలిసి తర్లువాలో పర్యటించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఇంకా వారి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. గతంలో ప్రభుత్వానికి ఇచ్చిన భూములకు పరిహారం పెంచాలని కూడా స్థానిక రైతులు డిమాండ్ చేశారు. వాటి గురించి కూడా ఆలోచిస్తామని గంటా మాట ఇచ్చారు. ఈ సందర్భంగా కొందరు దళారులు వచ్చి తమ భూములను భారీ రేటుకు కొంటామని చెబుతున్నారని అన్నారు. గతంలో కూడా చాలా మంది తమకు తెలియకుండానే తమ భూములు కాజేశారని వాపోయారు. వాటికి సంబంధించిన కేసులు నడుస్తున్నాయని గుర్తు చేశారు. ఇలాంటి మాయమాటలు నమ్మి మోసపోవద్దని, ఏదైనా అనుమానం ఉంటే అధికారులతో మాట్లాడాలని గంటా చెప్పారు. మాయగాళ్ల సమాచారం పోలీసులకు ఇవ్వాలని, వారి పని ప్రభుత్వం చూసుకుంటుందని తెలిపారు.

ఆసియాలోనే అతిపెద్ద గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ఏపీ ప్రభుత్వం దాదాపు 300 ఎకరాలకు పైగా భూమి కేటాయిస్తామని చెప్పడంతో పాటు డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించి చట్టం మార్చి కొన్ని రకాల మినహాయింపులు కూడా ఇచ్చారు. దీంతో ఏపీ వైపు గూగుల్ డేటా సెంటర్ వచ్చింది. దేశంలోనే ఇది చర్చకు దారి తీసింది. టిడిపి కూటమి పాలన పట్ల ప్రజల సంతృప్తి చెందేలా ఉండడం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మింగుడు పడని అంశంగా మారింది. ఈ తరుణంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన భూ సేకరణకు అనేక రూపాల్లో అవాంతరాలు ఎదురయ్యాయి. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా తీసుకోవడంతో.. రైతుల డిమాండ్లను సైతం పరిగణలోకి తీసుకున్నారు. పరిహారం విషయంలో సానుకూల నిర్ణయం తీసుకోవడంతో రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం విశేషం.భీమిలి నియోజకవర్గం పరిధిలోని ఆనందపురం మండలం తర్లువాడలో దాదాపు 300 ఎకరాలకు పైగా భూమిని గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వం కేటాయించింది. అయితే ఆశించిన స్థాయిలో పరిహారం ఇవ్వడం లేదని.. పునరావాస చర్యలు చేపట్టడం లేదని రైతుల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో కలుగజేసుకుంది.

## సత్యసాయి చెప్పిన సూత్రాలు..

## ప్రపంచానికి శాంతి మంత్రాలు

-మొదటిపేజీ తరువాయి

భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడాన్ని నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందించారు... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రోగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఏమైనా ప్రకతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్ లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి. సత్యసాయి సాయిబాబా సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కషి చేయాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

## 'అసత్యాలు, వదంతులతో

## లభక్తుల విశ్వాసాలను దెబ్బతీయొద్దు'

-మొదటిపేజీ తరువాయి

సహకరించామని, విచారణకు ఎప్పుడైనా హాజరుకావడానికి సిద్ధమని తెలిపారు. "శాస్త్రీయ ఆధారాలతో విచారణ జరగాలని, కానీ మీడియా లీకులు, రాజకీయ ప్రచారాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అసత్యాలు, వదంతులతో భక్తుల విశ్వాసాలను దెబ్బతీయొద్దు**

చంద్రబాబు నాయుడే మొదటగా లడ్డూలో జంతువుల కొవ్వు వాడారంటూ నిరాధార ఆరోపణలు చేసిన విషయాన్ని సుబ్బారెడ్డి గుర్తుచేశారు. అప్పుడు సుప్రీం కోర్టును ఆశ్రయించగా, కోర్టు.. సీబీఐ పర్యవేక్షణలో %ూ×ు%ను ఏర్పాటు చేయాలని ఆదేశించిందని తెలిపారు. ఇప్పుడు మళ్లీ అదే కథను ప్రచారం చేస్తున్నారని అన్నారు. మొదట వెజిటబుల్ ఫ్యాట్ కలిపారు అంటూ ఆరోపణలు చేశారని, తర్వాత జంతువుల కొవ్వు వాడారనే ఆరోపణగా మార్చారని పేర్కొన్నారు. "ఎక్కడైనా ల్యాబ్ నివేదిక ఉందా? సిట్ అధికారికంగా ప్రకటించిందా? లీకుల పేరిట విషప్రచారం ఎందుకని ప్రశ్నించారు. ముందు అనుమానాస్పదంగా గుర్తించిన నాలుగు నెయ్యి ట్యాంకర్లను తిరిగి పంపించామని అధికారులు చెప్పినప్పటికీ, ఇప్పుడు మళ్లీ నెయ్యి ఏ రకంగా తిరిగి వచ్చిందో చెప్పాలన్నారు.

**నెయ్యి ధరలపై ఆరోపణలు కూడా తప్పుడు ప్రచారం**

తాను చైర్మన్‌గా ఉన్న సమయంలో రూ.326 కిలో ధరకు కొనుగోలు చేసిన నెయ్యి నకిలీదని చెప్పడం హాస్యాస్పదమని ఆయన అన్నారు. "2017%-%18లో రూ.276, రూ.279 ధరలకు కొనుగోలు చేసిన నెయ్యి కూడా అదే లాజిక్ ప్రకారం నకిలీ అవుతుందా? అప్పటి లడ్డూలు కూడా అపవిత్రమా?" అని ప్రశ్నించారు.

**భక్తుల మనోభావాలతో రాజకీయాలు చేయొద్దు**

తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేయడం అపరాధమని, భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే కుట్ర అని సుబ్బారెడ్డి అభివర్ణించారు. మీడియా బా

## సత్యసాయి సెంట్రల్ ట్రస్టు

## జాతి నిర్మాణం కోసం పని చేస్తోంది

-మొదటిపేజీ తరువాయి

సేవే మాధవ సేవ అని సత్యసాయి బాబా భావించేవారు. సమాజానికి సేవలందించిన మహానుభావుల్లో సత్యసాయి బాబా అగ్రభాగాన ఉన్నారు. చాలామంది సత్యసాయి భక్తులు దేశ, విదేశాల్లో ఉన్న పేద వారికి సేవలందిస్తోన్నారు. సత్యం, మంచి వ్యక్తిత్వం, శాంతి, ప్రేమ వంటిని పాటించాలని సత్యసాయి బాబా నిరంతరం బోధించేవారు. లోక కళ్యాణం కోసం సత్యసాయి బాబా పని చేసేవారు. సత్యసాయి సెంట్రల్ ట్రస్టు జాతి నిర్మాణం కోసం పని చేస్తోంది. 1969లో మహిళల కోసం అనే సంక్షేమ కార్యక్రమాల చేపట్టడం మొదలు పెట్టారు. నేషన్ ఫస్ట్ అనే విధానంలో సత్యసాయి బాబా సేవలందించారు. దీన్ని అందరూ పాటించాలి. 100వ జయంత్యుత్సవాల సందర్భంగా సత్యసాయి బాబా స్ఫూర్తితో పని చేస్తామని సంకల్పం తీసుకోవాలని రాష్ట్రపతి కోరారు.

## రైళ్లలో ముంబైకి రాయలసీమ అరటి

-మొదటిపేజీ తరువాయి

ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అరటి ధరలు, కొనుగోళ్లపై వ్యాపారులతో ప్రతిరోజూ సమావేశాలు నిర్వహించి, మార్కెట్‌ను నిరంతరం పర్యవేక్షించాలని ఉద్యాన, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.

**మొక్కజొన్న, పత్తి రైతులను ఆదుకునేందుకు చర్యలు**

మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోవాల్సిన దుస్థితి నుంచి మొక్కజొన్న రైతులను గట్టెక్కించేందుకు ప్రభుత్వం ముందుకొచ్చింది. ధరల వ్యత్యాసాన్ని ధరల స్థిరీకరణ నిధి ద్వారా చెల్లించే అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. ఈసారి 8.18 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేయగా, మార్క్‌ఫెడ్ ద్వారా 2.04 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయాలని ఆదేశించారు. భవిష్యత్తులో సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ప్రయోగాత్మకంగా ఇతర ఏజెన్సీలతో కొనుగోళ్లు చేపట్టాలని పేర్కొన్నారు. పత్తి కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సహించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. రానున్న వర్షాల దృష్ట్యా కొనుగోళ్లను వేగవంతం చేయాలన్నారు. రంగుమారిన, తడిచిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) నిబంధనలైన తేమ శాతం వంటి కారణాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు. సీఎం సూచనలతో స్లాట్ బుకింగ్ సమస్య పరిష్కారమైందని అధికారులు వివరించారు. కొనుగోలు కేంద్రాలను ప్రతిరోజూ తనిఖీ చేస్తూ, రైతులతో నేరుగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

## పిలిచి పదవి ఇస్తామన్నా వద్దంటున్నారా

**విజయవాడ :** తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా ఉన్న దేవినేని ఉమామహేశ్వరరావును రాజ్యసభకు పంపడంపై పార్టీలో చర్చ జరుగుతుంది. మరో ఆరు నెలలో రాజ్యసభ స్థానాలు ఆంధ్రప్రదేశ్ లో ఖాళీ అవుతున్నాయి. ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాలను దక్కించుకుంటే ఆరేళ్ల పాటు పదవికి ఢోకా ఉండదు. అనేక మంది సీనియర్ నేతలు రాజ్యసభ రేసులో ఉన్నారు. అయితే దేవినేని ఉమామహేశ్వరరావుకు పెద్ద వయసు మించిపోలేదు. ఆయనను రాజ్యసభ కు పంపే కంటే ఎమ్మెల్సీ ఇవ్వడం మంచిదన్న అభిప్రాయం కూడా ఆయన అనుచరుల నుంచి వ్యక్తమవుతుంది. కానీ పార్టీ అగ్రనాయకత్వం ఆలోచనలు ఎలా ఉన్నాయన్న దానిపై ఇంకా క్లారిటీ మాత్రం రాలేదు రాజ్యసభ స్థానానికి వెళ్లారంటే ఇక ప్రత్యక్ష రాజకీయాలతో పాటు రాష్ట్ర రాజకీయాలకు కూడా దూరమయినట్లే భావించాల్సి ఉంటుంది. ప్రజలతో నేరుగా సంబంధం లేని పోస్టు కావడంతో దానిపై దేవినేని ఉమ లాంటి వ్యక్తులు అంతగా ఆసక్తి చూపరు. దేవినేని ఉమామహేశ్వరరావు రాజకీయమంతా టీడీపీలోనే కొనసాగుతుంది. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 1999 లో ఆయన నందిగామ నుంచి రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 2004లోనూ ఆయన నందిగామ నుంచి ఎన్నికయ్యారు. తర్వాత నందిగామ నియోజకవర్గం రిజర్వ్‌డ్ కావడంతో పార్టీ అధినాయకత్వం సూచన మేరకు మైలవరానికి షిఫ్ట్ అయ్యారు. 2009, 2014 ఎన్నికల్లో దేవినేని ఉమ మైలవరం నుంచి ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో మాత్రం తొలిసారి ఓటమి పాలయ్యారు దేవినేని ఉమ వ్యవహారంలో అధినాయకత్వం ఆలోచన ఎలా ఉందన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. ఉమ ఇక్కడుంటే మళ్లీ కృష్ణా జిల్లా రాజకీయాల్లో గ్రూపు తగాదాలు ఎక్కువవుతాయన్న వాదనలను కూడా పార్టీ నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశముంది. అదే సమయంలో దేవినేని ఉమను రాజ్యసభకు పంపాలంటే సామాజికవర్గం కూడా కొంత అడ్డంకి గా మారుతుంది. ఈ నేపథ్యంలో దేవినేని ఉమకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చిఇక్కడే కొనసాగిస్తారా? లేక వచ్చే ఎన్నికల్లో నందిగామ జనరల్ నియోజకవర్గం అయితే అక్కడి నుంచి పోటీ చేయవచ్చని సర్ది చెబుతారా? అన్నది ఇంకా తేలలేదు. రాజ్యసభ పదవి మాత్రం తనకు వద్దంటే వద్దని మాత్రం దేవినేని ఉమ చెబుతున్నట్లు తెలిసింది. పదవి ఇస్తామని ఎవరూ చెప్పకపోయినా.. తనకు పిలిచి పదవి

## విదేశాలలోనూ విశాల అవకాశాలు:


**డా. శశికాంత్ ఉడికేరి**




**బాపట్ల నవంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** 2025, దీక్షారంభం, కార్యక్రమాల ముగింపు సభలో ముఖ్య అతిథిగా గుల్బర్గా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా. శశికాంత్ ఉడికేరి పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ శాస్త్రం ప్రపంచవ్యాప్త ఉద్యోగ అవకాశాలకు మార్గం చూపే సమగ్ర విద్య అని చెప్పారు. వ్యవసాయ విద్య గ్రామీణాభివృద్ధి నుంచి వాతావరణ శాస్త్రం వరకు అనేక విభాగాలను కలిగి ఉండటంతో, విద్యార్థులు ప్రపంచంలో ఎక్కడైనా ఉద్యోగాలు పొందగలరన్నారు. ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్యాంపస్ వెలుపల లభించే ప్రతి అవకాశాన్ని వినియోగించుకోవాలని, రోజూ నోట్స్ రాసుకుంటూ పాఠాలను పునశ్చరణ చేయడం విజయానికి భూమిక అని విద్యార్థులకు సూచించారు. దీక్షారంభం పది రోజుల కార్యక్రమాలను డా. ఎం. శ్రీరేఖ వివరించగా, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తమ తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అసోసియేట్ డీన్ డా. ప్రసూన రాణి కోరారు. చివరగా సాహిత్యసాంస్కృతిక పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్జీదారులు ఫిర్యాదుదారుల సమస్యలపై అధికారుల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ – డా. శ్రీధర్ చెరుకూరి**



**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** అర్జీదారులు, ఫిర్యాదుదారుల సమస్యలపై జిఆర్ఏ అధికారులు బాధ్యతాయుతంగా, సానుకూల దృక్పథంతో స్పందించినప్పుడే ప్రజల సమస్యలను పెండింగ్ లేకుండా సమర్థవంతంగా పరిష్కరించగలమని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో వచ్చిన ఫిర్యాదుల పెండెన్సీ, జీఆర్ఏ ప్రతిస్పందనలపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఎస్డీసిలు వెంకటపతి, రంగస్వామిలతో కలిసి అన్ని డివిజన్ల రెవెన్యూ అధికారులుతో ఫిర్యాదుల పరిష్కారం, ఆడిట్ అంశాలకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిజిఆర్ఎస్ ద్వారా అందిన ఫిర్యాదుల పట్ల పరిష్కార నివేదిక అందివ్వడంలో గ్రీవెన్స్ రిడ్రెసల్ అథారిటీ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం ద్వారా మనం చేసే ప్రతి పని ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులకు మంచి పేరు వచ్చేలా చేపట్టాలన్నారు. అన్ని శాఖల్లో ఫిర్యాదుల పెండెన్సీ నమోదు వచ్చే నెల లోపు "0" స్థాయిలోకి వచ్చేలా పునఃపరిశీలించి ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

## సెకండ్ టైమ్ ఓవర్ లోడ్ అయితే...

**హైదరాబాద్ :** రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్న నేపథ్యంలో, తెలంగాణ రవాణా శాఖ అధికారులు కఠిన చర్యలకు సిద్ధమయ్యారు. ఓవర్‌లోడ్ వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాన్ని సీజ్ చేయాలని.. రెండో సారి నిబంధనలు ఉల్లంఘిస్తే.. అలాంటి వారి లైసెన్సులు,వెహికల్ పర్మిట్లు రద్దు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే అధికారులు.. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తనిఖీలు ముమ్మరం చేసి, వేలాది కేసులు నమోదు చేశారు. ప్రమాదాల నివారణకు విస్తృత ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.ఈమధ్య కాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ప్రతి రోజు ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదం జరుగుతూనే ఉంది. ప్రమాదాల నివారణ కోసం ప్రభుత్వాలు, అధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితం రావడం లేదు. ఇక తాజాగా చేవెళ్ల దగ్గర చోటు చేసుకున్న ప్రమాదమే ఇందుకు నిదర్శనం. ఈ క్రమంలో తెలంగాణ రవాణా శాఖ అధికారులు మరింత కఠిన నియమాలు అమలు చేయాలని భావిస్తున్నారు. ఇప్పటికే అమలవుతున్న సంస్కరణలను మరింత కఠినతరం చేయాలని నిర్ణయించుకున్నారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించి.. మరణాల రేటును తగ్గించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.ప్రమాదాల నివారణకు, సంస్కరణలను కఠినంగా అమలు చేయడం కోసం రవాణా శాఖ అధికారులు ఇప్పటికే 33 జిల్లా స్థాయి బృందాలు, 3 రాష్ట్రస్థాయి ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీటిల్లో డీటీసీ, ఆర్టీఏ, ఇతర అధికారులు ఉంటారు. వీరు నిరంతరం తనిఖీలు చేపడుతున్నారు. అలానే ముందస్తు సమాచారం లేకుండా.. ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి ఆయా బృందాలు తనిఖీలు చేయడానికి వెళ్లిపోతున్నాయి. ఎప్పుడు.. ఎక్కడ తనిఖీ చేస్తారు అనే దాని గురించి ఏమాత్రం బయటకు తెలియనివ్వడం లేదు. పది రోజులుగా ఇలానే రాష్ట్రవ్యాప్తంగా ముమ్మర తనిఖీలు నిర్వహించి రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారి మీద కేసులు నమోదు చేస్తున్నారు. ఈ పది రోజుల వ్యవధిలో నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను 4,748 కేసులు నమోదు చేశారు. తనిఖీల్లో భాగంగా మొత్తం 3,420 వాహనాలు సీజ్ చేశారు. ఈ అంశం మీద తెలంగాణ రవాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మరింత ముమ్మరంగా తనిఖీలు చేయాలని ఆదేశించారుఓవర్‌లోడ్ వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని.. అందుకే అధికారులు దాని మీద ఎక్కువ దృష్టి పెట్టాలని మంత్రి పొన్నం ఆదేశించారు. ఓవర్‌లోడ్ వాహనాలను సీజ్ చేయాలని.. సదరు వాహనాలు రెండో సారి కూడా ఓవర్‌లోడ్‌తో పట్టుబడితే.. వాటి పర్మిట్ మాత్రమే కాక.. ఆ వెహికల్ నడుపుతున్న డ్రైవర్.. డ్రైవింగ్ లైసెన్స్ కూడా రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలానే ఓవర్‌లోడ్ అంశంపై మైనింగ్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అంటే ఎక్కడైతే వాహనాల లోడింగ్ జరుగుతుందో.. అక్కడే వాటిల్లో ఓవర్‌లోడ్ నివారించేలా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**బోయినపల్లి కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల :** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు కూరగాయలు పరిశీలించారు మెనూ ప్రకారం చికెన్, మటన్ కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. విద్యార్థులు పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు ఈ సందర్భంగా విద్యాలయం లో 6వ, 9 వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు విద్యార్థులందరూ చదువుపై శ్రద్ధపెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు తాము అనుకున్న ఉద్యోగాలు,ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.విద్యాలయం ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండాలని, ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**పీ హెచ్ సీ తనిఖీ**

బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలించారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు వసతులపై క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని, నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ మంగంపల్లి అల్వాల రోడ్డు


**వనపర్తి :** పెద్దమందడి మండలంలోని పలు గ్రామీణ రహదారులకు మహర్దశ చేకూరింది. రూ. 5 కోట్ల రూపాయలతో పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామం నుంచి అల్వాల గ్రామం వరకు.రూ 5 కోట్ల రూపాయలతో గట్ల కానాపురం నుంచి అల్వాల క్రాస్ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం పనులక ఈ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామ గ్రామానికి పక్కా రోడ్ల నిర్మాణం జరుగుతుందని దీంతో గ్రామీణ రవాణా వ్యవస్థ మెరుగుపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందించిన ఎమ్మెల్యే



**వనపర్తి :** పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామ తండాకు చెందిన ఉన్స్ వాత్ దేవి, ఉన్సా వత్ శంకరమ్మ ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే వారికి నూతన వస్త్రాలను అందించి అభినందించారు.మంగంపల్లి గ్రామానికి చెందిన గుజ్జుల చెన్నమ్మ నూతన గృహప్రవేశానికి సైతం ఎమ్మెల్యే హాజరై నూతన వస్త్రాలను అందించి ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రతి మనిషి జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకునేందుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటాడని అలాంటి ఇబ్బందులను గుర్తించిన కాంగ్రెస్ పార్టీ నిరుపే దల సొంతింటి కలను నెరవేర్చేందుకు రూ. ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇంటి గృహ నిర్మాణాలకు సంబంధించి దళారుల నమ్మి మోసపోకూడదని ఎవరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా మీకు రూ 5 లక్షల రూపాయల బిల్లును ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్నాను: కడియం శ్రీహరి



**వరంగల్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసమే కాంగ్రెస్ పార్టీతో కలిసి పనిచేస్తున్నానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ నెల 23వ తేదీలోపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై సమాధానం ఇవ్వాలని సభాపతి నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆయన స్పందిస్తూ, తనకు నోటీసులు అందాయని తెలిపారు. అయితే, వివరణ ఇచ్చేందుకు మరికొంత సమయం కావాలని సభాపతిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు.సభాపతి ఇచ్చిన గడువులోగా వివరణ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. సభాపతి తీసుకునే నిర్ణయానికి తాను కట్టుబడి ఉంటానని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అధికార పార్టీతో కలిసి పనిచేస్తున్నందునే స్టేషన్ ఘనపూర్‌కు పెద్ద ఎత్తున అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఆయన వెల్లడించారు. తాను ఎవరికీ భయపడని వ్యక్తినని అన్నారు. ఒకవేళ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వస్తే తాను తిరిగి పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు తనను ఆశీర్వదిస్తారనే నమ్మకం తనకు ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

## అయ్యప్ప దయ ఉంటే అన్నీ ఉన్నట్లే అంటానికి నిదర్శనం మేనీడ్డి నందిశ్వరుడు గురూ స్వామి



**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం గ్రామంలో శ్రీ లలిత శివ జ్యోతి మహిళా సమాజం ఆధ్వర్యంలో గ్రామ రామాలయంలో మేనీడ్డి నందిశ్వరుడు కి ఘనంగా చిరు సత్కారం చేశారు, ఆయన 17 సార్లు శబరిమల అయ్యప్ప స్వామి వారి దీక్ష చేపట్టే, అంతేకాకుండా సింహాద్రిపురం గ్రామం నుంచి కాలీ నడక చేపట్టి 1470 కిలోమీటర్లు విజయవంతంగా నడిచి అయ్యప్ప స్వామి వారి దీక్ష పూర్తిచేసే వచ్చినందుకు గ్రామ పెద్దలు మరియు ప్రజలు వారికి అభినందనలు తెలియజేస్తూ లలితా శివ జ్యోతి మహిళా సంఘం వారి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కలిసి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో లలితా శివ జ్యోతి మహిళా సమాజం, నానాజీ స్వామి, భూలోకం, స్వామి, తను, వీరఘువ, బుజ్జి, శ్రీను, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు

## 'పల్లె నిద్ర' కార్యక్రమంతో ప్రజలకు దగ్గరగా పోలీసులు

**జిల్లా ఎస్పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, వి.ఎన్.పల్లి ఎస్ఐ మంజునాథ్ సిబ్బందితో కలిసి ఉరుటూరు గ్రామంలో 'పల్లె నిద్ర' కార్యక్రమం**

**గ్రామస్థులతో సమావేశం నిర్వహిస్తూ..**



**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** సైబర్ మోసాలు, డిజిటల్ అరెస్ట్, నకిలీ అధికారుల బెదిరింపులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఇటువంటి మోసపూరిత కాల్స్‌కు లోనవకుండా డయల్ 112 లేదా 1930 కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలను చదువులో ప్రోత్సహించి, మద్యం మాదక ద్రవ్యాల చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచాలని సూచించారు. చిన్న విషయాలకు ఆవేశపడకుండా సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పీఎస్ఐ సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నమయ్య జిల్లా డిఆర్వో కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న

**టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి**




**రాయచోటి నవంబర్ 22 ప్రజా జ్యోతి** రాయచోటి టౌన్‌లోని రాజధాని ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన అన్నమయ్య జిల్లా డిఆర్వో శ్రీ కోటపాటి మధుసూదన్ రావు గారి కుమార్తె వైష్ణవి అనిరుద్ వివాహ వేడుకలలో రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు పాల్గొన్నారు.వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలు, శాంతిసంపదలతో నిండి ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, జిల్లా అధికారులు, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు...




**తిరువూరు/గంపలగూడెం:(నవంబర్ 22, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి. నాగేశ్వరరావు):** తిరువూరు నియోజవర్గం గంపలగూడెం మండలం సత్యాలపాడు గ్రామంలోని శ్రీ సత్య సాయి వారి భజన మందిరం లో .....భగవాన్ శ్రీశ్రీశ్రీ సత్యసాయి బాబా వారి శత జయంతి ఉత్సవాలు సందర్భంగా...తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ మరియు ఉషోదయ ఫౌండేషన్ తిరుపతి వారి సంయుక్త ఆధ్వర్యంలో,జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమం ... డాక్టర్ వివి రత్నం మేనేజింగ్ డైరెక్టర్ మరియు డాక్టర్ ధనాసి ఉషారాణి (రచయిత్రి, ఉషోదయ ఫౌండేషన్ అధ్యక్షురాలు)వారి ఆధ్వర్యంలో ...మద్యాహం 1గంటకు నిర్వహించబడునని,దీనిలో భాగంగా ఉదయం(తెల్లవారుజామున) 4.30 గంటలకు జ్యోతి ప్రజ్వలన, నగర సంకీర్తన, సుప్రభాత సేవలు, పూజా కార్యక్రమం మరియు... కీర్తిశేషులు. డాక్టర్ తోకచిచ్చు రంగరాజు మరియు గ్రామ పెద్దల వారి ఆత్మ శాంతికై నివాళులర్పించు కార్యక్రమం అలాగే సత్య సాయి భజన కార్యక్రమం వీనుల విందుగా జరుగునని,సాయంత్రం 6 గంటలకు ముఖ్య అతిథి మాజీ ఫిలిం సెన్సార్ బోర్డు డైరెక్టర్ మరియు బళ్లారి రాఘవ కళా పీఠం అధ్యక్షులు...శ్రీ బొబ్బిళ్ళపాటి గోపాలకృష్ణ సాయి చే...కేక్ కటింగ్ మరియు పేదలు , దివ్యాంగులకు వస్త్ర దానం చేయబడును .మరియు...వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, కవులు, కళాకారులు, అతిథులకు .... శ్రీసత్య సాయి భజన బృందం వారిచే సత్కార కార్యక్రమం,తదుపరి తీర్థ ప్రసాదములు వితరణ, రాత్రి 7 గంటల నుండి 10 గంటల వరకు విజయవాడ వారిచే ...సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల విందుగా నిర్వహించెదరు.కావున యావన్మంది భక్త జనులు, కవులు,కళాకారులు , గ్రామ ప్రముఖులు,ప్రజలు అధిక సంఖ్యలో .... ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ...శ్రీ సత్య సాయి భజన బృందం.. (సత్యాలపాడు)వారు పత్రికా ప్రకటనలో తెలిపారు.

# జన్మదిన సందర్భంగా భగవంతుని ఆశీస్సులతో ఆమె మరింత ఉన్నత పదవులను అధిరోహించాలి

**చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ గార్ల సహకారంతో కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ప్రశాంతి రెడ్డి.**

**ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి గారి సహకారంతో ప్రభుత్వ నిధులతో పాటు స్వంత నిధులతో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు.**



**నవంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** కోవూరు శాసనసభ్యురాలు, టిటిడి పాలకమండలి సభ్యులు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి జన్మదిన సందర్భంగా నెల్లూరు లోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున జరిగిన జన్మదిన వేడుకలు జరిగాయి .తెలుగుదేశం పార్టీ ఈ కార్యక్రమం లో నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రశాంతి రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వేంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ప్రత్యక్ష రాజకీయాలలోకి రాక మునుపే వి పీ ఆర్ గారి సహకారంతో పెద్ద ఎత్తున ధార్మిక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీస్సులతో కోవూరు నియోజకవర్గం నుండి పోటీ చేసి కోవూరు చరిత్ర లో ఎన్నడూలేని మెజారిటీతో శాసనసభ్యులు గా ఎన్నికయ్యారు.ం శాసనసభ్యులు గా ఎన్నికయిన తరువాత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి గారి సహకారంతో నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రభుత్వ నిధులతో పాటు,తన సొంత నిధులు వెచ్చించి అనేక అభివృధి,సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. రైతాంగ కోసం తన సొంత నిధులతో రెండు మిషన్లు కొనుగోలు చేసి నియోజకవర్గంలోని ఇరిగేషన్ కాలువల్లో పూడిక తీయించారు. నియోజకవర్గ మహిళకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించి అవసరమైన వారికి వైద్యం చేయించారు.అనేక మందిని క్యాన్సర్ బారిన పడకుండా కాపాడారు. నియోజకవర్గంలో ఉన్న పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారికి తగిన సహాయం చేస్తున్నారు. ఈరోజు జన్మదినం జరుపు కుంటున్న ప్రశాంతి రెడ్డి గారికి భగవంతుడు ఆయు ఆరోగ్యాలు సిరి సంపదలు ప్రసాదించాలని,రాజకీయంగా మరింత ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటూ ఆమెకు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ చేస్తూన్నాను. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీమతి పనబాక భూలక్ష్మి, రమణా రెడ్డి, శ్రీదేవి, పోల్ శెట్టి, దోర్నాల హరిబాబు, అమృల్లా,డా ఊరందూరు సురేంద్ర బాబు, రసూల్, దర్శి హరికృష్ణ, ఉప్పు భాస్కర్, కంచి జ్ఞానేంద్ర, నన్నే సాహెబ్,అశం సురేష్, కృష్ణ,కోవూరు తెలుగుదేశం పార్టీ నాయకులు పంతంగి రామారావు, ఇంటూరి విజయ్,కలికి సత్యనారాయణ రెడ్డి, ఇందుపూరు మురళీ కృష్ణ రెడ్డి, బుదవరపు శివకుమార్,కే గోపాల్, మహామాద్, వావిళ్ళ భాస్కర్,సప్పరం వెంకటేశ్వర్లు, వహీద్, కాకి భగవాన్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన కార్యక్రమం






**రాయచోటి నవంబర్ 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, రాయచోటి: శ్రీ సాయి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ లో శనివారం నాడు "జెండర్ సెన్సిటైజేషన్ అంశంపై అవగాహన కార్యక్రమం"ను నిర్వహించారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా శక్తీకరణ, భద్రత, నైతిక విలువలు వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందిం చడానికి ఈ కార్యక్రమాన్ని విద్యాసంస్థ ఎన్ఎస్ఎస్ విభాగం మరియు మహిళా సెల్ సంయుక్తంగా నిర్వహించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ టి. చైతన్య, ప్రాజెక్ట్ అసోసియేట్ ఉమెన్ స్టడీ సెంటర్, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,విద్యార్థులతో మాట్లాడుతూ, లింగ అసమానతలు ఇంకా చాలాచోట్ల కనిపిస్తున్నాయని, వాటిని తొలగించడానికి విద్యార్థులే ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి తన కుటుంబం, కళాశాల, సమాజంలో సమానత్వ భావనను ఆచరణలో పెట్టినప్పుడు మాత్రమే నిజమైన మార్పు వస్తుందని వివరించారు.విద్యార్థుల్లో సున్నిత భావన పెంపొందించడం ప్రస్తుతం అత్యంత ముఖ్యమైందని చెప్పారు. డాక్టర్ ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్ ఉమెన్ స్టడీ సెంటర్ పద్మావతి యూనివర్సిటీ మాట్లాడుతూ మహిళాపురుషుల పట్ల సమాన గౌరవం, మర్యాద, సానుభూతి వంటి లక్షణాలు సమాజ పురోగతికి పునాదులు అవుతాయని తెలిపారు. జెండర్ బైయస్, హరాస్మెంట్, డిస్క్రిమినేషన్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు జాగ్రత్తగా నిలబడాలని సూచించారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి తన ప్రసంగంలో జెండర్ సెన్సిటైజేషన్ యొక్క మానసిక కోణాలను వివరించారు. సామాజిక మాధ్యమాలు, సినిమాలు, కుటుంబ వాతావరణం మన భావజాలాన్ని ప్రభావితం చేస్తాయని, అవగాహన లేనప్పుడు చిన్న చిన్న భావభేదాలే పెద్ద సమస్యలకు దారి తీస్తాయని చెప్పారు. మహిళల పట్ల కావాల్సిన గౌరవం, భద్రత, నైతిక ప్రవర్తన గురించి విద్యార్థుల్లో అవగాహన కలిగించారు.విద్యార్థులు అకాడమిక్‌గా మాత్రమే కాకుండా నీతిగా, విలువలతో కూడిన పౌరులుగా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళా గౌరవం, భద్రతను కాపాడటం ప్రతి ఒక్కరి కర్తవ్యమని చెప్పారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కే. రెడ్డయ్య మాట్లాడుతూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థులలో బాధ్యతను పెంచుతాయని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ, ఉమెన్ స్టడీ సెంటర్ డాక్టర్ ఇంద్రాణి, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారుల ప్రయోజనాలు కాపాడేందుకు మాత్రమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోంది

**కార్పొరేట్ల ప్రయోజనాలు కోసమే నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తోంది**

**మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై,లేబర్ కోడ్ల రద్దుకై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం!!**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**




**అన్నమయ్య జిల్లా నవంబర్ 22 ప్రజా జ్యోతి** దేశంలో బీజేపీ ప్రభుత్వం పెట్టుబడి దారుల ప్రయోజనాలు కాపాడేందుకు మాత్రమే పనిచేస్తున్నదని, కార్పొరేట్ల ప్రయోజనాలు కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేస్తోందని, మోడీ కార్మిక వ్యతిరేక విధానాలపై, నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ తెలిపారు.శనివారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల అనంతరంల లేబర్ కోడ్లను నోటిపై చేయడంతో తన కుటిలత్వాన్ని బయటపెట్టుకుందని ఆరోపించారు బానిసత్వం దిశగా దేశం అడుగులు వేస్తోందని, లేబర్ కోడ్ల అమలులో భావితరాల ఆశలు, ఆకాంక్షలు ఆవిరవుతాయని, వినాశకర పరిణామాలు తప్పబోవని హెచ్చరించారు. కార్మిక కోడ్లను తక్షణమే రద్దు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటిని అమలు చేయడం శ్రామిక వర్గంపై యుద్ధం ప్రకటించడమే అవుతుందని, అన్నారు. అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాలరాస్తూ, బానిసత్వంలోకి నెట్టే విధంగా నాలుగు కోడ్ల అమలునకు కేంద్రం సిద్ధమైందని విమర్శించారు .గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం చేస్తున్న పోరాటాలను, ఆందోళనలు సమ్మెలను కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నేడు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూడటం సిగ్గుచేటన్నారు.తక్షణమే 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి ముభారక్, పట్టణ కార్యదర్శి తిరుమల, జిల్లా సమితి సభ్యులు దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, చలపతి నాయుడు, ఆంజినేయులు,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణానికి భూమి పూజ



**దువ్వూరు, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల పరిధిలోని మాచనపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎంపీడీఓ సుబ్బారెడ్డి భూమి పూజ చేశారు. భవన నిర్మాణానికి 32 లక్షలు మంజూరైన్నట్లు ఎంపీడీవో తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎఈ సుబ్రహ్మణ్యం, టీడీపీ మండల కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి,భాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి,మాచనపల్లె టీడీపీ నాయకులు సాకం రామసుబ్బారెడ్డి,సాకం నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ జక్కు చంద్రశేఖర్ రెడ్డి మరియు సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి మూడు నెబులైజేషన్ మిషన్ లు అందజేత


**లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం**

**సూపరిండెంట్ డా.లక్ష్మి ప్రసాద్**



**రాయచోటి నవంబర్ 22 ప్రజా జ్యోతి** లయన్స్ క్లబ్ ఆప్ రాయచోటి ఆధ్వర్యంలో రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఉపాధ్యక్షులు లయన్ వి.హరీష్ చంద్ ఆర్థిక సహాయంతో మూడు నెబులైజేషన్ మిషన్లను హాస్పిటల్ సూపరిండెంట్ డా. లక్ష్మీ ప్రసాద్ గారికి అందజేయడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పసుపులేటి శ్యామ్ తెలిపారు. అనంతరం దాత ఉపాధ్యక్షుడు లయన్ వి.హరీష్ చంద్ మాట్లాడుతూ రాయచోటి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నెబులైజేషన్ మిషన్ కొరత ఉన్నందున నా వంతుగా మూడు నెబులైజేషన్ మిషన్లను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్ మహమ్మద్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట నవంబర్ 22 ప్రజా జ్యోతి** ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పవద్దని, అధికారులకు సూచించారు.నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజా సమస్యలు తక్షణం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని,అదేవిధంగా చిన్న చిన్న కోసం వచ్చే ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవద్దని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు – నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా అవసరాలను తీర్చే విధంగా అధికారులు జవాబు దారీతనంతో పని చేయాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీ వీ సుబ్బరాజు, మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు అందించాలి




**పోడూరు, నవంబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** తూర్పుపాలెం గ్రామస్తులకు త్రాగునీరు అందించాలని సిపిఎం మండల కన్వీనర్ కె వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం తూర్పుపాలెం గ్రామంలో మైక్రో ఫిల్టర్ల ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు గ్రామప్రజలకు అందజేయాలనీ సంతకాల సేకరణ చేసి శనివారం సచివాలయం సెక్రటరీ ఎమ్ చిన సత్యనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం వచ్చిన ప్రజలకు త్రాగునీరు అందించడం లేదని వారికీ వివరించారు. త్రాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. చెరువు నీరు మట్టి మలినాలతో ఉండటం తో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యను పై అధికారులకు చెప్పి గ్రామంలో త్రాగునీరు అందించాలని గ్రామస్తులు కోరారు. ఈకార్యక్రమలో శాఖ కార్యదర్శి కంకటాల భాస్కరరావు, పిల్లి ప్రసాద్, మోడీ మోజేష్, గ్రామస్తులు కలిసి వినతిపత్రం అందించారు. సెక్రటరీ స్పందించి పై అధికారులకు నివేదిక అందజేస్తామని హామీ ఇచ్చారు.

# "సత్యసాయి బోధనలు కాలాతీతం విశ్వ శాంతికి మార్గదర్శకాలు"

. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**పుట్టపర్తి (ప్రజాజ్యోతి ప్రతినిధి)** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం శ్రీ సత్యసాయి ప్రశాంతినిలయం పూర్ణచంద్ర ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము పాల్గొని భావోద్వేగపూర్వక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేశ్ , శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ ఆర్.జే. రత్నాకర్ , సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు శ్రీ నిమిష్ పాండే సహా అనేక ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ "మానవ సేవే మాధవ సేవ ౹ సత్యసాయి బోధన ప్రతిదినం స్ఫూర్తి" శ్రీ సత్యసాయి బాబా వారి పవిత్ర స్మృతికి నమస్కారం తెలియజేసిన ఆమె, బాబా మార్గనిర్దేశం దేశవ్యాప్తంగా మరియు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని సేవా మార్గంలో నడిపించిందని కొనియాడారు. "లవ్ ఆల్ సర్వ్ ఆల్ సందేశం విశ్వవ్యాప్తం, శాశ్వతం"సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే అయిదు మానవ విలువలను బాబా పాఠ్యాంశాలుగా నిలిపారని రాష్ట్రపతి పేర్కొన్నారు."కారెక్టర్ ఈజ్ ది బెస్ట్ క్వాలిటీ ౹ విద్యతో పాటు స్వభావ నిర్మాణం అత్యంత ముఖ్యం" సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్న నాణ్యమైన, నిష్కామ విద్యను ఆమె ప్రశంసించారు. 1969లోనే బాలికల విద్య కోసం ప్రత్యేక మహిళా క్యాంపస్ ప్రారంభించడం బాబా నారీశక్తిపై ఉన్న దూరదృష్టిని స్పష్టం చేస్తుందని తెలిపారు. ఉచిత వైద్య సేవలు తాగునీటి ప్రాజెక్టులు ప్రశంసనీయం సత్యసాయి ఆసుపత్రులు ఉచిత వైద్యాన్ని





అందించడం, వేలాది గ్రామాలకు తాగునీరు చేరుస్తూ సేవలు చేయడం అత్యంత గొప్పదని పేర్కొన్నారు. "2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశం ౹ ప్రతి సంస్థ, ప్రతి పౌరుడి పాత్ర కీలకం"దేశ అభివృద్ధిలో ధార్మిక సంస్థలు, సేవా సంస్థలు, ఎన్జీఓలు, ప్రైవేట్ సంస్థలు భాగస్వామ్యంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. "ప్రేమ, సేవను జీవితాల్లో ఆచరించే సంకల్పం చేద్దాం" సత్యసాయి శతజయంతి మన అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని, ప్రపంచ శాంతి కోసం కలిసి పనిచేయాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. చివరిగా ఆమె కార్యక్రమ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలుపుతూ "జై హింద్, జై భారత్" అని సభను ముగించారు.

# లవ్ ఫర్ అల్ సేవ్ ఫర్ అల్.. బాబా నినాదం...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడు

**పుట్టపర్తి నవంబర్ 22(ప్రజాజ్యోతి ప్రతినిధి)** సత్యసాయి బాబా జయంత్యుత్సవాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..లవ్ ఆల్ సర్వ్ ఆల్, ఎప్పుడూ సేవ చేస్తూనే ఉండాలి... ఎవ్వరిని నొప్పించకూడదు అనేది సత్యసాయిబాబా సిద్ధాంతం. సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింసా అనేది సత్యసాయి బాబా ప్రవచించిన ఐదు సూత్రాలు.సత్యసాయి బాబా చెప్పిన సిద్ధాంతాలు.. సూత్రాలను పాటిస్తే ప్రపంచం శాంతిగా ఉంటుంది.ఆంధ్రా, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాల్లో తాగు నీటి సౌకర్యాన్ని కల్పించారు. సత్యసాయి బాబాతో నాకు మంచి అనుబంధం ఉంది.తాగు నీటి ప్రాజెక్టు కోసం అవసరమైతే ప్రశాంతి నిలయాన్ని తాకట్టు పెట్టాలని సత్యసాయి బాబా భావించారు. కానీ ఆయన అభిప్రాయాన్ని తెలుసుకున్న భక్తులు... పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి తాగు నీటి ప్రాజెక్టులకు నిధులు సమకూర్చారు. ఇప్పటికే అదే స్ఫూర్తిని సత్యసాయి బాబా భక్తులు కొనసాగించడం నాకు సంతోషాన్నిస్తోంది. వివిధ ప్రాణాంతక రోగాల బారిన పడిన వారికి సత్యసాయి బాబా ట్రస్టు ఆదుకుంటోంది. మానవ సేవే... మాధవ సేవ అనే సిద్ధాంతాన్ని సత్యసాయి బాబా ట్రస్ట్ అమలు చేసి చూపిస్తోంది. శాంతికి బ్రాండ్ అంబాసిడర్ లాగా సత్యసాయి బాబా నిలుస్తారు. 7.50 లక్షల వాలంటీర్లు సత్యసాయి బాబా ట్రస్ట్ ద్వారా సేవలందించారు... ఏ వ్యవస్థకు ఇంతటి శక్తి లేదు. ఇవాళ సత్యసాయి ట్రైబల్ ఉమెన్ హెల్త్ కేర్ ప్రొగ్రాం ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది.




ఏమైనా ప్రకృతి వైపరీత్యాలు వస్తే సత్యసాయి బాబా స్ఫూర్తితో సేవలందిస్తారు. ధనవంతులు... పెద్ద ఉన్నతాధికారుల కుటుంబాలకు చెందిన పిల్లలను ప్రశాంతి నిలయానికి పంపి సేవా కార్యక్రమాలు చేయిస్తారు. 140 దేశాల్లో 2 వేలకు పైగా బ్రాంచ్ లు సత్యసాయి బాబా ట్రస్టుకు ఉన్నాయి. భగవాన్ సత్యసాయి బాబా భక్తులు శాంతికి అంబాసిడర్లుగా నిలవాలి సత్యసాయి సాయిబాబు సిద్ధాంతాన్ని సర్వత్రా వ్యాపితం చేసేలా కృషి చేయాలి.రాష్ట్రపతి ముర్ము జీవితం అందరికీ ఆదర్శప్రాయం.

# అరటి రైతులను ఆదుకుంటాం..

జాయింట్ కలెక్టర్. శివనారాయణ శర్మ

**అనంతపురం నవంబర్ 22(ప్రజాజ్యోతి ప్రతినిధి )**అరటి పంట మార్కెట్ ధర తగ్గడం పై గౌరవ సంయుక్త కలెక్టర్ గారు క్షేత్ర స్థాయి పంట పరిశీలన అనంతపురం జిల్లాలో 2025 గాను అధికంగా 38,984 ఎకరాలలో రైతులు అరటి సాగు చేపట్టారు. ఇది గత సంవత్సరం 2024 సాగు విస్తీర్ణం 27,365 కంటే 30% అధికం. 2024 సంవత్సరంలో అధిక ధర కారణంగా ఎక్కువ మంది రైతులు అరటి సాగు చేపట్టారు. అంతేకాకుండా మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ వంటి ఉత్తర భారత దేశ రాష్ట్రాలలో కూడా అధిక విస్తీర్ణం సాగులో ఉన్నది. దీని కారణంగా గత సంవత్సరం కంటే ధరలు తగ్గుముఖం పట్టినవి గత నెల వరకు ఇతర దేశాలకు ఎగుమతులు ఉండడం కారణంగా మొదటి పంట కడప జిల్లా అరటికి టన్ను 15000 రూపాయలు గరిష్టంగా నమోదైనది. దాని కారణంగా అనంతపురం జిల్లా నందు కూడా రెండవ పంటకు 7000 రూపాయలు ఒక టన్నుకు నమోదైనది. ప్రస్తుతం ఆ రెండో పంట అనంతపురం జిల్లాలో 14789 ఎకరాలు సాగులో ఉన్నది. ఇందులో ఇప్పటివరకు కోత అయిపోయిన విస్తీర్ణం 12089 ఎకరాలు ఇంకా మిగిలినది రెండవ కోత పంట 1900 ఎకరాల మాత్రమే దీని నవంబర్ నెలలో 7500 టన్నులు మరియు డిసెంబర్ నెలలో 21 వేల టన్నులు కోతకు రావాల్సి ఉన్నది. అనంతపురం జిల్లాలో అరటి 30 శాతం లోకల్ మార్కెట్ కి అదేవిధంగా 30 శాతం దూర ప్రాంతాలకు 40 శాతం ఇతర దేశాలకు





ఎగుమతి అవుతున్నది, అదేవిధంగా కేజీ ధర లోకల్ మార్కెట్ నందు మూడు నుంచి నాలుగు రూపాయలు ఉన్నది .ఎగుమతి ధర 7 నుంచి 8 రూపాయలు ఉన్నది వ్యత్యాసం అయితే మూడు నుంచి నాలుగు రూపాయలు ఉన్నది. దీనికి ముఖ్య కారణం విస్తీర్ణం ఎక్కువగా ఉత్తర భారతదేశంలో ఉన్నది ముఖ్యంగా మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్ ,మధ్యప్రదేశ్ మొదలైన రాష్ట్రాలలో అరటి ఎక్కువగా దొరకడం వల్ల ఎగుమతి దారులు అనంతపురం వైపు రావడం లేదు అదేవిధంగా ఎగుమతి దారులకు రవాణా ఖర్చులు మహారాష్ట్ర పోలిస్తే ఇక్కడ రెండింతలు ఖర్చు అవుతుంది, కావున ఎగుమతి దారులు అనంతపురం రావడానికి సుముఖంగా లేరు.అదేవిధంగా ఈరోజు గౌరవ జాయింట్ కలెక్టర్ సారు గొంది రెడ్డి పల్లె గ్రామం, రాప్తాడు మండలంలో సీనప్ప అనే రైతు సాగు చేసిన అరటి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. దీనిలో ముఖ్యంగా రైతు మూడు ఎకరాలు రెండవ పంట తొలగించడం జరిగినది మరియు ఒకటిన్నర ఎకరా మొదటి పంట కలదు , దీనికి ప్రధాన కారణం గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల అదేవిధంగా ఎక్కువ రోజులు పంట పొలంలో ఉన్నట్లయితే ఫ్రూట్ ష్లై డామేజ్ ఎక్కువగా ఉంటుంది ఈ డ్యామేజ్ ప్రధాన పంట కూడా సోకే అవకాశం ఉందని రైతు పంట తొలగించడం జరిగింది. ఈరోజు ఇదే గ్రామం నందు కేజీ 3.50/- రూపాయలు ఒక రైతు నుండి మరియు రూ' 5.50/- మరియొక రైతు పొలము నుండి దళారులు కొనడం జరిగినది జాయింట్ కలెక్టర్ సార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదిక పంపి అరటి సాగు చేస్తున్న రైతులకు గిట్టుబాటు ధర తోపాటు రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకుంటాము అని తెలియజేయడం జరిగింది.మరియు ఎగుమతులు పెంచడానికి అవసరమైన లాజిస్టిక్స్ సహకారమను రైలు శాఖ ద్వారా ప్రయత్నం చెస్తునాము అని జాయింట్ కలెక్టర్ సార్ తెలియజేశారు.

# శ్రీనివాస కళ్యాణంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి

**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** డిసెంబర్ 13వ తారీకు గోవింద స్వాముల ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో నిర్వహించబోవు శ్రీనీవాస కళ్యాణోత్సవంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని కామనూరు గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వాహకులైన గోవింద భక్త బృందం తో కలిసి ఎమ్మెల్యే ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గోవింద భక్త బృందం మాట్లాడుతూ డిసెంబర్ 13న పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించే శ్రీనివాస కళ్యాణం సందర్భంగా ముందుగా ఉదయం 9 గంటలకు ఆర్టీసీ బస్టాండ్ నుండి కళ్యాణ వేదిక వరకు శోభాయాత్ర, సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామని వివరించారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ, టిటిడి వారిచే అన్నమాచార్యుల గీతాలాపన వుంటాయని తెలిపారు. కావున ప్రజలు పాల్గొని



స్వామి, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న

తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**రాజంపేట నవంబర్ 22 ప్రజా జ్యోతి** ప్రజలను ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిప్పవద్దని, అధికారులకు సూచించారు. నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి ప్రజా సమస్యలు తక్షణం పరిష్కారం అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని,అదేవిధంగా చిన్న చిన్న కోసం వచ్చే ప్రజలను కార్యాలయాలు చుట్టూ తిప్పుకోవద్దని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు.శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు – నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నిర్వహించి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా అవసరాలను తీర్చే విధంగా అధికారులు జవాబు దారీతనంతో పని చేయాలని ఆయన హితవు పలికారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జీ వీ సుబ్బరాజు,మరియు ఇతర పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబునాయుడు ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు న్యాయం చేయాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చనిపోయిన కార్యకర్తల కుటుంబాలకు డబ్బులు సీఎం చంద్రబాబు నాయుడు శాంక్షన్ చేయడం జరిగింది. అలాగే సీఎంఆర్ ఎఫ్ కు సంబంధించిన అమౌంట్ కూడా శాంక్షన్ చేయడమైనది. అంతేకాకుండా ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని ఈదుగా అభివృద్ధికి మరియు షాది ఖానా కు కాంపౌండ్ వాల్ కు కూడా అమౌంట్ ను ముఖ్యమంత్రి శాంక్షన్ చేయడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి నష్టపోయిన రైతులను కూడా ఆదుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు భరోసా ఇవ్వడం జరిగింది.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు విద్యార్థినీ విద్యార్థులు ఎంపిక




**శిరివెళ్ల నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోవిందరాజు విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లోఈనెల 18వ తేదీ జరిగిన జిల్లా స్థాయి బేస్బాల్ ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కలవరచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు 9వ తరగతి విద్యార్థి రిహాన్ హుసేన్ ఏడవ తరగతి విద్యార్థిని అక్షరమాహి ను, అదేవిధంగా ఏడవ తర గతి విద్యార్థిని సీమా సాఫ్ట్బాల్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీల కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధా నోపాధ్యాయులు గోవిందరాజ తెలియజేశారు. ఈనెల 29వ తేదీ నుండి హాలో నెల్లూరు, ఒకటవ తేదీ వరకు చిత్తూరు జిల్లా పలమనేరు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉధ్యాయులు షేక్షావలి తెలియజేశారు

## యోగ శిక్షణ శారీరక మానసిక ఆరోగ్యానికి రక్షణ

డా.కె.వెంకటసుబ్బారెడ్డి

**బద్వేల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** శ్రీ బిజీవేముల వీరారెడ్డి డిగ్రీ కళాశాలలో యూనిట్ -2 ప్రోగ్రామ్ ఆఫీసర్ సి.హెచ్. ఈశ్వరయ్య 47 మంది వాలంటీర్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ క్యాంపులో భాగంగా ఆరవ రోజు పెద్దిరాజుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగ శిక్షణ పై అవగాహన



కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో మనిషి యంత్రముతో పాటు సమానంగా పనిచేయవలసిన అవసరం వచ్చిందని కనుక ఒత్తిడిని జయించవలసిన అవసరం ఉన్నదని అందువలన మనిషి శారీరక, మానసిక దృఢత్వం కొరకు యోగ చాలా అవసరం అన్నారు ఇందులో పాల్గొన్న వ్యాయామ అధ్యాపకులు ఆదినారాయణ రెడ్డి విద్యార్థులతో వివిధ రకాల యోగాసానాలు వేయించి వాటివలన ఏ విదంగా ప్రయోజనం కలుగుతుందో క్షుణ్ణంగా వివరించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ సి. హెచ్. ఈశ్వరయ్య మాట్లాడుతూ వ్యాయామం శారీరక, మానసిక వికాశానికి చాలా అవసరం కానీ ప్రస్తుత ఉరుకులు, పరుగుల జీవితంలో వ్యాయమానికి సమయం కేటాయించడం సాధ్యపడదు కనుక ఆరోగ్యాన్ని కాపాడుకొనేందుకు యోగ సరైన మార్గమని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వి.రమణ రావు విద్యార్థిని విద్యార్థులు అద్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రాయచోటి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్




**రాయచోటి నవంబర్ 22 ప్రజా జ్యోతి** రాయచోటి అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి మహేష్ అన్నారు, స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో, రాయచోటి,నియోజకవర్గ కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రాంతీయ అభివృద్ధి పేరుతో భారీగా నిధులు కేటాయించినప్పటికీ, అనేక పనులు నిలిచిపోయి ఉండటం ప్రజల్లో తీవ్ర ఆందోళనకు కారణమైంది.రాయచోటి పట్టణం మరియు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, వైద్య సదుపాయాలు, వ్యవసాయ సాగునీరు మరియు ఉపాధి అవకాశాల లోటుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తాగునీటి సమస్య మునిసిపాలిటీ పరిధిలో శుద్ధి నీటి ప్లాంట్ లేకపోవడం వల్ల ప్రజలు కలుషిత నీరు తాగాల్సి వస్తోంది. వెలిగల్ల ప్రాజెక్టు ఆయకట్టు నీరు విడుదలలో ఆలస్యం లేకుండా విడుదల చేయాలి, వైద్య సదుపాయాల లోపం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరత, స్కానింగ్ యంత్రాలు అందుబాటులో లేకపోవడం, ఉద్యోగావకాశాల లోపం యువతకు ప్రభుత్వ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, పరిశ్రమలు లేదా /ప్రభుత్వ సంస్థలు అభివృద్ధి చెందలేదు. రైతుల టమోటా ఆధారిత పరిశ్రమ, మామిడి జ్యూస్ ఆధారిత పరిశ్రమ శీతల గిడ్డంగులు, ఏర్పాటు చేయడం ద్వారా రైతాంగం తో పాటు ఈ ప్రాంతం అభివృద్ధి జరుగుతుందన్నారు రాయచోటి అన్నమయ్య జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించేంతవరకు భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి జక్కుల వెంకటేష్, కార్యవర్గ సభ్యులు పి కోటేశ్వరరావు, రంగారెడ్డి, మగ్రి సుమిత్ర, జగన్ బాబు, ఆంజనేయులు, పజిల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన..









**ఏలూరు:(నవంబర్ 22, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం రెవిన్యూ తహశీల్దార్ కార్యాలయంలో" శనివారం సమాచార హక్కు చట్టం 2005 వర్క్ షాప్ నిర్వహించారు, అక్టోబర్ 12 సమాచార హక్కు చట్టం ఆవిర్భావ దినోత్సవం పురస్కరించు కొని గతనెలలో" చట్టం పై అవగాహన పోస్టర్స్ రెవిన్యూ తహశీల్దార్ పి.వి.యన్. ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్, జి. పవన్ కుమార్ గోడ పత్రికలు, కరపత్రాలు, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో" ప్రజలకు పంపిణీ చెయ్యగా, ఈ రోజు స్థానిక ప్రజలకు, రెవిన్యూ సిబ్బందికి సమాచార హక్కు చట్టం 2005 పై ఆగిరిపల్లి మండల కేంద్రంలో" సమాచార హక్కు చట్టం సామాన్యులకు చేతిలో" బ్రాహ్మ హస్త్రం, సమాచార హక్కు చట్టం సామాన్యుల సమస్యల పరిష్కారానికి ఆయుధం నినాదాలతో" ర్యాలీ నిర్వహించారు, అనంతరం యం.ఆర్.ఓ. కార్యాలయంలో" చట్టం 2005 ఎలా వినియోగించుకోవాలి, అర్జీ దాఖలు చేయుట, వంటి అంశాలపై మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, పి.వి.యన్. ప్రసాద్ తెలియజేశారు, డిప్యూటీ తహశీల్దార్,జి. పవన్ కుమార్ మండలంలో సమాచారం కావలసిన వారు, కార్యాలయంలో నేరుగా సంప్రదించి సమాచారం పొందవచ్చని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో" ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు అయ్యంకి సురేష్ బాబు, సంస్థ రాష్ట్ర చైర్మన్ సయ్యద్ లాల్ సాహెబ్, ఆర్గనైజేషన్ మండల చైర్మన్ పలగాని పాపారావు పాల్గొని సమాచార హక్కు చట్టం 2005 అర్జీలకు సత్వరమే, యం.ఆర్.ఓ. కార్యాలయంలో సమాచార అందించడం అభినంద నియమని, ప్రతి కార్యాలయంలో ఈ రీతిగా చట్టాన్ని అమలు చేస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, నిబద్ధతతో విధులు నిర్వహిస్తున్న అధికారులకు అభినందనీయమని అన్నారు, ప్రతి మూడు నెలలకు ఒక సారి చట్టం పై సదస్సులు నిర్వహించి చట్టం మరింత ప్రజలకు చేరువ చెయ్యాలని అన్నారు, ఈ కార్యక్రమంలో" రెవిన్యూ సిబ్బంది, సామాజిక కార్యకర్తలు ఆర్గనైజేషన్ సభ్యులు, తాడంకి కోటేశ్వర రావు, దొండపాటి దినేష్, యలమర్తి భవాని శంకర్, అయ్యంకి యశ్వంత్ కుమార్, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# రబీ సాగు పై రైతులకు అవగాహన సదస్సు.





**రుద్రవరం నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** మండలంలోని శ్రీరంగాపురం గ్రామం లో కృషి విజ్ఞాన కేంద్రం, యాగంటిపల్లె శాస్త్రవేత్తలు మరియు జిల్లా వనరుల కేంద్రం అధికారులు సంయుక్తంగా మండల వ్యవసాయ అధికారి సుమతి ఆధ్వర్యం లో రైతులకు రబీ సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.సుధాకర్ మాట్లాడుతూ రైతుకు ఒకే పంటగా మొక్కజొన్న సాగు చేయకుండా పంట మార్పిడి చేయడం వలన భూమి నుంచి వచ్చే కొన్ని రకాల తెగుళ్లను నివారించ వీలవుతుంది మేలైన రకాలను ఎంపిక చేసుకొని సాగు చేయడం వలన అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని అదే విధంగా రబీ సీజన్ లో మొక్కజొన్న కి ప్రత్యామ్నాయంగా మినుము మరియు ఆముదాలు సాగు చేసుకోవాలని రైతులకు సూచించారు . కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డా.బాలరాజు మాట్లాడుతూ మినుము పంటలో వచ్చే ఎండు తెగులును నివారించడం కోసం 90 కేజీల మాగిన పశువుల ఎరువులో 1 లేదా 2 కేజీల సూడోమోనాస్ మరియు ట్రైకోడెర్మా విరిడి కలిపి దుక్కిలో చల్లుకున్నట్లయితే ఎండు తెగులును నివారించడం వీలవుతుందని అదేవిధంగా వరిలో విత్తన శుద్ధి కోసం కేజీ విత్తనానికి 8-10 గ్రాముల సూడోమొనాస్ కలిపి విత్తనం చల్లుకున్నట్లయితే నారుమడిలో అగ్గి తెగులును నివారించుకోవచ్చని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు చెన్నయ్య మాట్లాడుతూ రబీ లో సాగు చేసిన మినుము, జొన్న మరియు కంది పైర్లపై సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన పెట్టుబడులు తగ్గి భూమి నిస్సారం కాకుండా అధిక రసాయన ఎరువులు వాడవలసిన అవసరం లేకుండా వ్యవసాయ అధికారుల సూచన ప్రకారం ఎరువుల మోతాదు పాటిస్తూ వాయు కాలుష్యం, నీటి కాలుష్యం తగ్గించి అధిక దిగుబడి సాధించవచ్చునని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వెంకటేశ్వర రెడ్డి, కెవికె విస్తరణ శాస్త్రవేత్త రవి గౌడ్, మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి ,వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు , ఫహీమ తబస్సుమ్,గ్రామ వ్యవసాయ సహాయకులు రవితేజ, శ్రీకాంత్, దినేష్,ఉమాదేవి, శివకృష్ణ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల, కళాశాల బస్సులపై మైదుకూరు లో ప్రత్యేక తనిఖీలు


విద్యార్థుల భద్రతే మా ప్రధాన లక్ష్యం - మైదుకూరు డీఎస్పీ

**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ ఆదేశాల మేరకు మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేట్ పాఠశాలలు అలాగే కళాశాలలకు చెందిన బస్సులపై మైదుకూరు పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, రక్షణను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు మైదుకూరు డీఎస్పీ జి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ తనిఖీలలో పోలీసులు బస్సుల ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ఇన్స్యూరెన్స్ పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు తదితరాలను పరిశీలించారు. అంతేకాకుండా, బస్సుల్లో ఉండే ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, సీటింగ్ సామర్థ్యం వంటి అంశాలను కూడా అధికారులు పరిశీలించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని పోలీసులు స్పష్టం చేశారు. డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అతివేగం వలన కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై పోలీస్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించారు. డ్రైవర్లు ఎప్పటికప్పుడు తగిన విశ్రాంతి తీసుకోవడం, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనాలు నడపకూడదని ప్రత్యేకంగా హెచ్చరించారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థుల రవాణా బాధ్యతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, వాహనాలపై రవాణా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని పోలీస్ అధికారులు



ఆదేశించారు. ఉదయం, సాయంత్రం సమయంలో డ్రైవర్ వాహనం తీసుకుని విద్యార్థుల కోసం వెళుతున్న సమయంలో స్కూల్ యాజమాన్యం చెక్ చేసి పంపాలని పోలీసులు సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో సిఐ రమణారెడ్డి ఎస్సై చిరంజీవి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో రెడ్డి సంఘం నాయకులు



**దువ్వూరు, నవంబర్22 (ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని పెద్ద జొన్నవరం గ్రామమంనందు అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వర రెడ్డి ధర్మపత్ని సునీత లు నూతనంగా నిర్మించిన శనివారం గృహప్రవేశ వేడుకల్లో అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతల రెడ్డి లు పాల్గొన్నారు. వెంకటేశ్వరరెడ్డి దంపతులు నూతన గృహప్రవేశం తోపాటు, సత్యనారాయణ వ్రతం కూడా చేశారు. శనివారం ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన జగన్మోహన్ రెడ్డి, శకుంతల రెడ్డి తదితరులు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామసభ లో మండల వ్యాప్తంగా 3852 పేర్లను తొలగింపు



**పోడూరు, నవంబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం 16 గ్రామాలలో గ్రామసభలు నిర్వహించినట్లు ఉపాధి హామీ అదనపు అధికారి కోట బాబురావు అన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ శానిటైజేషన్ పై అన్ని గ్రామాలలో సర్పంచ్ ల అధ్యక్షతన జరిగిందన్నారు గ దీనిలో భాగంగా ఇప్పటి వరకు జాబ్ కార్డ్ ఉపయోగించని, చనిపోయిన వారు ఇతర ప్రాంతాలు,దేశాలు వెళ్ళి స్థిరపడినవారు, పనిచేయలేని వృద్ధులు, వికలాంగులు హౌసింగ్ నిమిత్తమే ఉపయోగించుకున్న జాబ్ కార్డులను,ఇంకా పనికి రానివారు పేర్లు తొలగించుటకు గ్రామసభ తీర్మానాలు చేసుకొని మండల వ్యాప్తంగా 3852 జాబ్ కార్డులు పేర్లను తొలగించుట జరిగిందని వారు తెలిపారు. ఈగ్రామ సభలో ప్రజా ప్రతినిధులు, ఉపాధి శ్రామికులు, మేట్సు పాల్గొన్నారు

## సమగ్ర శిక్ష అందిస్తున్నా హిందూ యంగ్ వరల్డ్.



**రుద్రవరం నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిరోజూ ది హిందూ పత్రికను ఆసక్తిగా చదువుతున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో టీచర్లు పర్యవేక్షణలో విద్యార్థుల్లో పఠనాభిరుచిని పెంపొందించడం, సమకాలీన అంశాలపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. విజయవాడ స్టేట్ ఆఫీసు సమగ్ర శిక్ష వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పేపర్ రీడింగ్ ద్వారా విద్యార్థులు ప్రస్తుత వ్యవహారాలపై అవగాహన పదజ్ఞానం, భాషా నైపుణ్యం విశ్లేషణా సామర్థ్యం పోటీ పరీక్షలకు అవసరమైన జ్ఞానం అందుకుంటున్నారు. ఉపాధ్యాయుల పర్యవేక్షణలో రిమెయిన్స్ ఆఫ్ ది న్యూస్, ఎడిటోరియల్స్, ఎడ్యుకేషన్ పేజీలు వంటి విభాగాలను విద్యార్థులు ఆసక్తిగా చదివి, వాటిపై చర్చలు కూడా నిర్వహిస్తున్నారు. ఇది వారి అలవాట్లను మెరుగుపరచి, విద్యను మరింత బలోపేతం చేస్తోంది. ఈ మంచి ప్రయత్నం మా ఉపాధ్యాయ బృందం ద్వారా, విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు.

## ఘనంగా కోవూరు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**విడవలూరు నవంబర్ 22 ప్రజా జ్యోతి** కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్లపల్లి లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల ఇంచార్జ్ అడపాల శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు వందలాదిమంది పాల్గొని ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేశారు అలాగే అన్నదాన కార్యక్రమం చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి ఇంకా ఎన్నో ఉన్నత స్థాయిలకు ఎదగాలని కోరారు. సేవా భావం కలిగిన ప్రజలకు ఎప్పుడు అండదండగా ఉంటుందని కోవూరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా దొరకటం మాకు ఎంతో అదృష్టమని అన్నారు సేవా భావం కలిగి విపిఆర్ ట్రస్టు ద్వారా ఎంతోమందికి సహాయం చేస్తున్నారని ప్రజల సమస్యలు తెలుసుకొని వెంటనే ఆ సమస్యకు పరిష్కారం చూపుతుందని.మాకు ఎప్పుడు అండగా ఉండే ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఇలాగే ఇంకా ఎన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బానిసత్వాన్ని కార్మిక వర్గంపై రుద్దేందుకే నాలుగు లేబర్ కోడ్లు అమలు

సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర




**ప్రజా జ్యోతి పత్తికొండ** లేబర్ కోడ్ల అమలకు వ్యతిరేకంగా సిఐటియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలోని స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న అధ్యక్షతన వహించగా సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర మాట్లాడుతూ బానిసత్వాన్ని కార్మిక వర్గంపై రుద్దేందుకే ఈ నాలుగు లేబర్ కోడ్లను అమలు చేశారని కార్పొరేటర్లకు కార్మిక వర్గాన్ని కట్టు బానిసగా చేసేందుకు కార్మిక వ్యతిరేక మార్పులను తీసుకురావడానికి ఇలాంటి దుచ్చెర్య చేపట్టారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒంటెద్దు పోకడను వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోని సిఐటియు కార్మిక సంఘాలన్నీ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. కార్మికులు ఏదైనా ఒక కంపెనీలో పని చేస్తున్న సమయంలో లాకౌట్ చేయాలంటే వందమంది అంతకుమించి కార్మికులు ఉంటే ఆ సంస్థ తప్పనిసరిగా ప్రభుత్వం అనుమతులు తీసుకోవాలని ఇప్పుడు ఆ నిబంధనలు కాస్త 300 మంది కార్మికులు ఉండేలా కార్మిక చట్టాన్ని మార్చడం దుర్మార్గమైన చర్య అని 300 మందికి తక్కువ ఉన్న కంపెనీలు కార్మికులపై ఇష్టానుసారంగా వారి పెత్తనాన్ని అవలంబించే విధానం నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని ఇంతటి దుర్మార్గమైన చట్టాలను వెంటనే వెనక్కు తీసుకొని 29 చట్టాలను అమల్లో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నాలుగు లేబర్ కోడ్ల జీవోను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుజులు, శికామణి, ప్రజానాట్యమండలి నాయకులు పి.కాశన్న, డివైఎఫ్ఐ నాయకులు డి. అలిపిర, బజారు హమాలి వర్కర్స్ యూనియన్ మేస్త్రి ఉరుకుందు, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చిన్న హుస్సేన్, చంద్ర, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కాశన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రంగనాథు, ముస్లిం మైనార్టీ నాయకులు హజరత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామతీర్థం లో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదిన వేడుకలు

.టీడీపీ నాయకుడు ఆవులు వాసు నాయకత్వంలో కేక్ కటింగ్ లు చెట్లు నాటే కార్యక్రమం



**విడవలూరు నవంబర్ 22 ప్రజా జ్యోతి** పేద ప్రజల ఆశాజ్యోతి మంచి మనసున్న మా మేడం టిటిడి బోర్డు సభ్యురాలు మరియు కోవూరు నియోజవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పెద్ద ఎత్తున రామతీర్థం మరియు వెంకటనారాయణపురం గ్రామాల లో పుట్టినరోజు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆవులు వాసు మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీ రామలింగేశ్వర దేవస్థానంలో పెద్ద ఎత్తున పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు అదేవిధంగా దేవాలయలో అర్చకులు తో మేడం కి ఆశీర్వాదాలు తెలియజేశారు. అంతే కాకుండా సేవలో నిబద్ధత ప్రజల కోసం పోరాడే ధైర్యవంతురాలు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్ని కొనియాడారు. గడిచిన 17 నెలలో ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా విపిఆర్ ఫౌండేషన్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని తెలిపారు. నియోజకవర్గంలో క్యాన్సర్ స్కానింగ్ల టెస్టులు ఉచితంగా నిర్వహించారని వెల్లడించారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. మెగా జాబ్ మేళాలో నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. టిటిడి బోర్డు సభ్యురాలుగా శ్రీవారి భక్తులకు విశిష్ట సేవలు అందిస్తున్నారు అన్నారు అదేవిధంగా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆశయాల ప్రకారం మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టినట్లు వాసు తెలిపారు. ఈరోజు నాటిన మొక్కే రానున్న రోజుల్లో మహా వృక్షంగా ఎదిగి ప్రజలకు నీడను ఇవ్వనట్లుగా చెప్పారు భగవంతుడు ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని మరిన్ని ఉన్నత శిఖరాలు అదోరహించాలని ఆకర్షించారు.

# శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్లో పట్టభద్రులైన వారికి పట్టాలు అందచేసిన ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్









**పుట్టపర్తి నవంబర్ 22(ప్రజాజ్యోతి ప్రతినిధి)** స్నాతకోత్సవంలో పాల్గొన్న ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ మాట్లాడుతూ...శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థను అద్భుతంగా తీర్చిదిద్దారు. 2047 నాటికి భారత దేశం నెంబర్-1 స్థానంలో ఉంటుంది. పట్టభద్రులుగా పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు ఆ అభివృద్ధిలో భాగస్వాములు కాబోతున్నారు. గత మూడు రోజుల్లో దేశంలో అత్యున్నత స్థానంలో ఉన్న వారు జయంత్యుత్సవాల్లో పాల్గొన్నారు .సత్యసాయి బాబా ఎంతటి శక్తిమంతులనేది దీని ద్వారా అర్థమవుతుంది. రాజకీయాల్లోకి రావాలని మంత్రి లోకేష్ చెప్పినప్పుడు విద్యార్థుల నుంచి మంచి స్పందన కన్పించింది... దీని బట్టి విద్యార్థులు భవిష్యత్ లీడర్లుగా మారతారని ఆశిస్తున్నాను. కలలో కూడా ఊహించనంతటి గొప్ప సమాజాన్ని రూపొందించగలరనే నమ్మకం ఇక్కడున్న విద్యార్థులను చూస్తే కలుగుతోంది. ఏ యూనివర్శిటీలోనూ కన్పించినంతటి క్రమశిక్షణ, నిబద్దత శ్రీ సత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ సంస్థలో కన్పిస్తుంది. కాన్వొకేషన్ లో క్రమశిక్షణ పాటిస్తూ విద్యార్థులు నేల మీద కూర్చోవడం ఎక్కడా చూడలేదు. పట్టా పుచ్చుకున్న విద్యార్థులకు... యంగ్ మైండ్స్ తయారు చేసిన ఈ సంస్థకు అభినందనలు. ఉచితంగా ఇంత పెద్ద ఎత్తున విద్యను అందివ్వడం గొప్ప విషయం.ప్రపంచం చెప్పేది భారత దేశం వింటుందనేది పాత మాట... భారత దేశం చెప్పేది ప్రపంచం వింటోందనేది కొత్త మాట... దేశాన్ని ఈ స్థాయికి తీసుకెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోదీ పాత్ర కీలకమైనది. ఇన్నోవేషన్లకు కేంద్రంగా... సుస్థిరాభివృద్ధికి ప్రతిరూపంగా భారత దేశాన్ని ప్రధాని తీర్చిదిద్దారు. ఎంత మందిని గ్రాడ్యుయేట్లుగా తీర్చిదిద్దామనేది ముఖ్యం కాదు... ఎంత మంది మంచి పౌరులుగా తీర్చిద్దామనే కోణంలో ఈ సంస్థను నడపడం సంతోషాన్నిస్తోంది. సత్యసాయి బాబా సూత్రాలను దేశ విదేశాలకు తీసుకెళ్లడానికి ఇక్కడ చదువుకున్న విద్యార్థులే బ్రాండ్ అంబాసిడర్లు.




రీసెర్చ్ రంగానికి ఎక్కువ నిధులు వినియోగించాలి... అప్పుడే మంచి ఫలితాలు వస్తాయి. కోవిడ్ కు టీకాలను కనుగొంది మన భారత దేశమే... దీన్ని మన దేశంతో పాటు... వివిధ దేశాలకు ఫ్రీగా ఇవ్వడమనేది నరేంద్ర మోదీ అచీవ్మెంట్. పాదాలకు నమస్కారం చేయడం మన సంస్కృతి... కానీ విదేశాల్లో ఈ సంప్రదాయం లేదు.కానీ నరేంద్ర మోదీ ఓ దేశానికి వెళ్లినప్పుడు ఆ దేశ ప్రెసిడెంట్ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ కాళ్లకు నమస్కారం పెట్టారు. ఇది నాకు చాలా ఆశ్చర్యానికి గురి చేసింది. 100కు పైగా దేశాలకు కోవిడ్ టీకాలను మన దేశం ఉచితంగా పంపిణీ చేసింది... అందుకే పాదాభివందనం చేశానని ఆ దేశ ప్రెసిడెంట్ చెప్పారు. భారత మాత శక్తిమంతమైనదే కాదు... దయగలిగినది కూడా... దయతో లేకుంటే... ఎంత శక్తి ఉన్నా నిరర్థకమే. విదేశాల్లో కూడా కొన్ని టీకాలు తయారు చేశారు... కానీ వారు ఎక్కువ ధరకు 7500 డాలర్లకు అమ్మాలని భావించారు... కానీ ప్రధాని మోదీ ఏనాడూ కోవిడ్ టీకాలను అమ్మాలని అనుకోలేదు... అందుకే ప్రధాని మోదీ ఇవాళ గ్లోబల్ లీడర్ గా ఎదిగారు. ప్రపంచ ఆర్థిక శక్తిగా నాలుగో స్థానంలో భారత దేశం నిలిచింది. ఆధునిక విధానాలను పాటించాలి... సంప్రదాయాలను పాటించాలి. మన కోసం మనం బతకడంతో పాటు... ఇతరుల గురించి బతకడమనేది ఉత్తమ విధానం. డ్రగ్స్ ఇప్పుడు అతి పెద్ద సవాలుగా మారింది... నో టూ డ్రగ్స్ అంటురీ పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టాలి.సత్యసాయి బాబా సిద్ధాంతాలు.. సూత్రాలే నిజమైన విద్య.

## మా అసెంబ్లీకి ఎంపికైన వైవిఎస్ విద్యార్థిని ఎస్ వై ఆసిఫా



**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిల్డ్రన్ మాక్ అసెంబ్లీకి రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గము నుండి ఒక విద్యార్థిని ఎంపిక చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో మన ప్రొద్దుటూరు నియోజకవర్గం నుండి వైవిఎస్ పురపాలక బాలికొన్నత పాఠశాల నుండి ఎస్. వై .ఆసిఫా, పదవ తరగతి విద్యార్థినిని అధికారులు ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే గారైన మాన్యశ్రీ వరదరాజుల రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విద్యార్థినిని శాలువాతో సత్కరించి, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులను అభినందించడం జరిగింది

## ట్రావెల్ బస్సును ఢీకొన్న లారీ డ్రైవర్ కు తీవ్ర గాయాలు



**చాగలమర్రి నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** చాగలమర్రి మండలం మద్దూరు గ్రామ సమీపంలో శనివారం తెల్లవారుజామున మరో ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గురైంది. పి ఆర్ ఎల్ ట్రావెల్స్ కు చెందిన బస్సు చెన్నై నుండి కర్నూలుకు వెళుతుండగా చాగలమర్రి టోల్ ప్లాజా దాటిన తర్వాత లారీ రాంగ్ రూట్లో వచ్చి ట్రావెల్స్ బస్సును ఢీకొనింది. డ్రైవర్ సమయస్ఫూర్తిగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ ప్రకాష్ రెడ్డి (28) తీవ్రంగా గాయపడ్డాడు. బస్సులో 25 మంది ప్రయాణికులను సురక్షితంగా కిందికి దించి మరో బస్సులో గమ్యస్థానానికి తరలించారు.

## మెడికల్ కాలేజీలు ప్రవేటికరణకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణ



**పోడూరు, నవంబర్ 22,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**పాలకొల్లు వైసిపి ఇన్చార్జి గుడాల శ్రీ హరి గోపాలరావు (ఆదేశానుసారం కోటి సంతకాల ప్రజా ఉద్యమంలో బాగంగా మెడికల్ కాలేజీలను ప్రైవేటు కరణకు వ్యతిరేకంగా పాలకొల్లు 8 వ వార్డులో ప్రజలకు విషయం వివరించి శనివారం సంతకాలు సేకరించినట్లు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు అన్నారు.ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా కార్యదర్శి శంకరాపు శ్రీనివాసరావు , పట్టణ వైసిపి ప్రదాన కార్యదర్శి యందం ఆదిలక్ష్మి , వైసిపి పట్టణ బూిూతు కమిటీ విభాగం అద్యక్షులు అనిశెట్టి బార్గవ రెడ్డి , వార్డు అద్యక్షులు యందం శ్రీను , చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు ,సినియర్ నాయకులు పఠాని జానీ, బాలి సాయి గారు తదితరులు పాల్గొన్నారు.

## యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసం అలాగే కెరీర్ కౌన్సిలింగ్




**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కమీషనర్, యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆదేశాల మేరకు ఈ రోజు అనగా 22.11.2025వ తేదీన ప్రొద్దుటూరు నందలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యందు "వ్యక్తిత్వ వికాసం మరియు కెరీర్ కౌన్సిలింగ్" పై అవగాహనా సదస్సు నిర్వహించడమైనదని స్టెప్, ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి, వి.వి. సుబ్బరాయుడు తెలియజేసారు. ఈ కార్యక్రమములో భాగముగా, రిసోర్స్ పర్సన్, గుణ శేఖర్ మాట్లాడుతూ, వ్యక్తిత్వ వికాసం అనగా ప్రతి ఒక్కరు మంచి అలవాట్లతో ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, తదుపరి వారి యొక్క మనస్సు చదువు,కళలు, క్రీడలు పట్ల ఏకాగ్రత కలిగి మంచి ఉన్నత స్థితికి ఎదగాలని ఆకాంక్షించారు. స్టెప్, ఇంచార్జి ముఖ్య కార్యనిర్వహణాధికారి వి.వి. సుబ్బరాయుడు మాట్లాడుతూ, దేశ జనాబాలో యువత 33 శాతం వున్నదని, ప్రపంచంలో ఏ ఇతర దేశంలో యువత ఇంత శాతం లేదని తెలుపుతూ, యువజన సర్వీసుల శాఖ వారు స్టెప్ ద్వారా యువతకు వ్యక్తిత్వ వికాసంతో పాటు కళలు, క్రీడలు మొదలగు వాటి గురించి అవగాహనా కార్యక్రమాలు వివిధ కళాశాలల నందు విరివిగా నిర్వహిస్తూనామని తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్, గురుమూర్తి రెడ్డి మాట్లాడుతూ, ఈ అవగాహనా సదస్సు మా కళాశాల యందు నిర్వహించడం ఎంతో సంతోషదాయకమని, ఇటువంటి కార్యక్రమాలు మా కళాశాలలో మరెన్నో చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల విధ్యార్ధిని విద్యార్థులు దాదాపు 175 మందితో పాటు కళాశాల సిబ్బంది మరియు స్టెప్ సిబ్బంది టి. నాగయ్య పాల్గొన్నారు.

# ఏపీకి మరో తుఫాన్ ముప్పు.. వాతావరణ శాఖ హెచ్చరికలు

**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మొంథా తుఫాన్ బీభత్సంతో కోలుకోని ఆంధ్రప్రదేశ్ రైతాంగాన్ని మరో తుఫాన్ ముప్పు వెంటాడుతోంది. మొంథా మిగిల్చిన పంటనష్ట అంచనా, పరిహారం అంశాలు ఇంకా పూర్తికాక ముందే మరో తుఫాన్ ప్రభావం రాష్ట్రంపై ఉండొచ్చని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇప్పటికే భారీ నష్టం చవిచూసిన రైతులు, తీర ప్రాంత ప్రజలు ఈ తాజా హెచ్చరికతో భయాందోళనకు గురవుతున్నారు. వాతావరణ శాఖ ప్రకారం.. రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. అది 24వ తేదీన వాయుగుండంగా, 26వ తేదీ నాటికి తుఫానుగా బలపడే అవకాశం ఉన్నట్లు సూచించింది. ఈ తుఫాన్ తీరం వైపునకు కదిలే అవకాశాలను పరిశీలిస్తుండగా, దాని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో వర్షాలు మొదలవుతాయని, నేటి నుంచి వచ్చే వారం రోజుల పాటు తీవ్ర వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. తుఫాన్ ప్రభావం కారణంగా రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఉత్తర కోస్తా జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండి హెచ్చరించింది. తీర ప్రాంతాల్లో ఈదురుగాలులు వేగం పెరగవచ్చని, మత్స్యకారులు సముద్ర యాత్రకు వెళ్లవద్దని సూచించింది. 26వ తేదీ నుంచి తుఫాన్



ప్రభావం ఏపీలో మరింతగా ఉండవచ్చని అధికారులు వెల్లడిస్తున్నారు. తాజా ప్రకృతి హెచ్చరిక నేపథ్యంలో పంటలను రక్షించుకోవడంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముంది. ఇప్పటికే భారీ నష్టాల నుంచి కోలుకోని రైతాంగంపై మరో విపత్తు ముంచుకొస్తుండడం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది.

# రాజ్యాంగ విలువలే నాకు మార్గదర్శి..

- వీడ్కోలు ప్రసంగంలో జస్టిస్ గవాయ్
- భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పదవీ విరమణ
- వీడ్కోలు సభలో తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగం
- మున్సిపల్ స్కూల్‌లో చదివిన తాను ఈ స్థాయికి చేరడం రాజ్యాంగం చలవేనని వ్యాఖ్య
- సామాజిక న్యాయం, పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేశానన్న జస్టిస్ గవాయ్
- తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న జస్టిస్ సూర్యకాంత్

**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ నవంబర్ 23, 2025న పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా ఆయనకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ తన సుదీర్ఘ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను, తన న్యాయవాద, న్యాయమూర్తి వృత్తిలోని అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగ ప్రసంగం చేశారు. ఒక సామాన్య మురికివాడలోని మున్సిపల్ పాఠశాలలో చదువుకున్న తాను, దేశ అత్యున్నత న్యాయస్థానానికి ప్రధాన న్యాయమూర్తిగా ఎదగడం కేవలం భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప అవకాశం వల్లే సాధ్యమైందని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమానికి తదుపరి సీజేఐగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు, వివిధ హైకోర్టుల న్యాయమూర్తులు, అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వికాస్ సింగ్, సీనియర్ న్యాయవాదులు, జస్టిస్ గవాయ్ కుటుంబ సభ్యులు హాజరయ్యారు. జస్టిస్ గవాయ్ ప్రసంగానికి ముందు, సభ మొత్తం లేచి నిలబడి చప్పట్లతో ఘనంగా అభినందనలు తెలియజేసింది.

### అంబేడ్కర్ స్ఫూర్తితో నా ప్రయాణం

జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో తన నేపథ్యాన్ని గుర్తుచేసుకున్నారు. "మా నాన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొనేవారు. దాంతో నా చిన్నతనం నుంచే రాజ్యాంగ విలువలు నా మనసులో బలంగా నాటుకుపోయాయి. ఒక మురికివాడలోని మున్సిపల్ స్కూల్‌లో నా విద్యాభ్యాసం ప్రారంభమైంది. అప్పట్లో నేనీ స్థాయికి చేరుకుంటానని కలలో కూడా ఊహించలేదు. ఒక పబ్లిక్ సెక్టార్ కంపెనీలో మేనేజర్‌గా బంగ్లా సంపాదించాలని మాత్రమే కలలు కన్నాను. కానీ విధి, భారత రాజ్యాంగం నన్ను ఈ అత్యున్నత స్థానంలో నిలబెట్టాయి" అని ఆయన పేర్కొన్నారు. తన 41 ఏళ్ల న్యాయవాద, న్యాయమూర్తి ప్రస్థానంలో రాజ్యాంగంలోని సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి సూత్రాలే తనకు మార్గనిర్దేశం చేశాయని తెలిపారు. ముఖ్యంగా అంబేడ్కర్ చేసిన హెచ్చరికలను ఆయన ప్రస్తావించారు. "రాజకీయ న్యాయంతో పాటు సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించకపోతే, మనం ఎంతో కష్టపడి నిర్మించుకున్న ప్రజాస్వామ్య సౌధం పేకమేడలా కూలిపోతుందని అంబేడ్కర్ హెచ్చరించారు. ఆ మాటలను స్ఫూర్తిగా తీసుకుని నా ప్రయాణంలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేశాను" అని జస్టిస్ గవాయ్ వివరించారు.

### పర్యావరణం, సామాజిక న్యాయంపై కీలక తీర్పులు

న్యాయమూర్తిగా తన ప్రయాణంలో పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం తనకు అత్యంత ముఖ్యమైన అంశాలని జస్టిస్ గవాయ్ తెలిపారు. "పర్యావరణ పరిరక్షణకు సంబంధించి గడిచిన మూడేళ్లలో సుమారు 18 తీర్పులు వెలువరించాను. వందలాది ఉత్తర్వులు జారీ చేశాను. పూణెలోని రిజర్వ్ ఫారెస్ట్ భూమిని కాపాడటం నుంచి, థార్ ఎడారి విస్తరించకుండా అడ్డుకట్ట వేసే ఆరావళి పర్వతాల పరిరక్షణ వరకు అనేక కేసులను పరిష్కరించగలిగాను" అని ఆయన గుర్తుచేసుకున్నారు. "బుల్డోజర్ జస్టిస్"గా ప్రాచుర్యం పొందిన తీర్పును ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒక వ్యక్తి నేరానికి పాల్పడ్డాడనే అనుమానంతో లేదా శిక్ష పడినంత మాత్రాన, అతని కుటుంబ సభ్యులు నివసించే ఇంటిని కూల్చివేయడం సరికాదు. నివాస హక్కు ప్రాథమిక హక్కు అని ఆ తీర్పులో స్పష్టం చేశాం" అని ఆయన తెలిపారు. రిజర్వేషన్లలో ఉప వర్గీకరణపై తాను ఇచ్చిన తీర్పును సమర్థించుకున్నారు. "ఒక చీఫ్ సెక్రటరీ కొడుకుతో ఒక వ్యవసాయ కూలీ కొడుకు సమానంగా పోటీ పడగలడా? అసమానులను సమానంగా చూడటం అసమానతను మరింత




పెంచుతుంది. అందుకే వెనుకబడిన వారికి ప్రత్యేక పరిగణన అవసరం" అని తన తీర్పు వెనుక ఉన్న తర్కాన్ని వివరించారు.


### బార్, బెంచ్ సంబంధాలు.. యువ న్యాయవాదులకు ప్రోత్సాహం

న్యాయవ్యవస్థ అనే బంగారు రథానికి బార్, బెంచ్ రెండు చక్రాలని తాను బలంగా నమ్ముతానని జస్టిస్ గవాయ్ అన్నారు. బార్ అసోసియేషన్ డిమాండ్లను నెరవేర్చడంలో తాను, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ మహేశ్వరి ఎంతో కృషి చేశామని తెలిపారు. యువ న్యాయవాదులను ప్రోత్సహించడం తన బాధ్యతగా భావించానని, వారికి అవకాశాలు కల్పించేందుకు సీనియర్ న్యాయవాదులను మెన్షనింగ్ నుంచి కూడా కొంతకాలం నిలువరించానని గుర్తుచేసుకున్నారు. తన పదవీకాలంలో సహచర న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు రిజిస్ట్రీ, తన వద్ద పనిచేసిన లా క్లర్కులు, తన కుటుంబ సభ్యులు అందించిన సహకారాన్ని మరువలేనన్నారు. ముఖ్యంగా తన భార్య డాక్టర్ తేజస్విని, పిల్లలు ఎంతో త్యాగం చేశారని భావోద్వేగంగా చెప్పారు. భవిష్యత్తులో తన సొంత జిల్లాలోని గిరిజనుల కోసం పనిచేయాలనే ఆలోచన ఉందని తెలిపారు. "మీరు ఎవరికైనా మంచి చేయగలిగితే చేయండి. ఒకవేళ చేయలేకపోతే, కనీసం శత్రువుకు కూడా హాని తలపెట్టకండి" అని తన తండ్రి చెప్పిన మాటలను, జాన్ వెస్లీ చెప్పిన స్ఫూర్తిదాయక సూక్తులను ఉటంకిస్తూ జస్టిస్ గవాయ్ తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం, తదుపరి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, బార్ అసోసియేషన్ ప్రతినిధులు జస్టిస్ గవాయ్‌ను ఘనంగా సత్కరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి







- వైసీపీ పార్టీ నుండి టీడీపీ లోకి చేరిన 50 కుటుంబాలు
- కష్టపడి పని చేసిన ప్రతీ ఒక్క కార్యకర్తకు సముచిత గుర్తింపు ఉంటుంది
- పార్టీ కండువా కప్పి స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు, కిమిడి కళావెంకట రావు

**చీపురుపల్లి , ప్రజాజ్యోతి న్యూస్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు, చీపురుపల్లి శాసన సభ్యులు, కిమిడి కళావెంకట రావు అన్నారు. యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ కిమిడి రామ్ మల్లిక్ నాయుడు సమక్షంలో శనివారంనాడు మెరకముడిదాం మండలం కొర్లం పంచాయతీ కొత్త కర్ర గ్రామం నుంచి వైఎస్సార్సీపీ పార్టీకి రాజీనామా చేసి 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కిమిడి కళా వెంకట రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం పై ప్రజల్లో రోజురోజుకు మరింత నమ్మకం ఏర్పడుతుందన్నారు. అభివృద్ధి అంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమని నమ్మిన ప్రజలు ఓట్లు వేసి గెలిపించడమే కాకుండా వైసీపీ అరాచకాలను తెలుసుకుని స్వయంగా టీడీపీ పార్టీలోకి చేరడం ఆనందించదగ్గ విషయమని తెలిపారు. ప్రజా శ్రేయస్సు కొరకు నిరంతరం పరితపించే నాయకుడు చంద్రబాబుకి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉంటారని పేర్కొన్నారు. అనంతరం మల్లిక్ నాయుడు మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న పార్టీ ఒక్క కార్యకర్తకు పార్టీలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. సుమిచిత స్థానం కల్పిస్తామని, అందరూ కలసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. మెరక ముడిదాం మండలంలో రానున్న సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో విజయం సాధించే విధంగా అందరూ కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బూర్లె రాము నాయుడు, బూర్లె రవి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి తెలుగుదేశం పార్టీలో చేరామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమలాపురం ఎమ్మెల్యే ప్రజా దర్బార్



**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప బిల్టప్ సర్కిల్ పుత్తా ఎస్టేట్‌లోని టీడీపీ కార్యాలయంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణచైతన్య రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జీలు స్వీకరించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల వినతులను సమగ్రంగా పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

## కుమార్నపల్లిలో సైబర్ భద్రతపై అవగాహన

- ఎస్సై పెద్ద ఓబన్న

గ్రామసభలో ప్రజల భద్రత, సైబర్ మోసాలపై కీలక సూచనలు

**ఆపద సమయాల్లో హెల్ప్‌లైన్ నంబర్లు ప్రజలకు,మహిళల భద్రత, బంగారు ఆభరణాల జాగ్రత్తలు**

ఎస్పీ ఆదేశాలతో - గ్రామంలో పోలీసుల చైతన్యం



**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** వల్లూరు మండల పరిధిలోని కుమార్నపల్లి గ్రామంలో జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించిన ఎస్సై పెద్ద ఓబన్న. గ్రామ ప్రజలకు సైబర్ నేరాలు, వ్యక్తిగత భద్రత, మహిళల రక్షణ వంటి అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి గొడవలకు తావివ్వకుండా అందరూ పరస్పరం మంచిగా మెలుగుతూ సుఖంగా జీవించాలి. ఏ సమస్య వచ్చినా పోలీసులను వెంటనే సంప్రదించాలని గ్రామస్తులకు సూచించారు. మహిళలు ఒంటరిగా ఉన్నప్పుడు లేదా బంగారు ఆభరణాలతో ఇంటి బయటకి వెళ్లేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, తెలియని వ్యక్తులపై నమ్మకం ఉంచకూడదని సూచించారు. ఇంట్లో బంగారం ఉన్నప్పుడు తగిన భద్రతా చర్యలను పాటించాలని, ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలు, అనుమానాస్పద ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలు, ఓటిపి / లింక్ మోసాలు వంటి వాటిని గుర్తించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళలకు విశదీకరించారు. ఆపదసమయాల్లో ప్రజలకు ఉపయోగపడే ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను 100/112 అత్యవసర సహాయం.1098 చైల్డ్ లైన్ పిల్లల రక్షణ. 181 గృహ హింస ఫిర్యాదులు. 1091 మహిళల రక్షణ.1930 సైబర్ నేరాల టోల్ ఫ్రీ నెంబర్లను తెలియపరిచారు. తక్షణ సహాయం కోసం ఈ నంబర్లు ప్రతి ఒక్కరికీ తెలియడం అవసరమన్నారు.

## దళితులపై 20192024 మధ్య జరిగిన దాడులు,



**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి నవంబర్ 22** దమనకాండపై ఒక్క మాట మాట్లాడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్సీ నాయకులు, ఈరోజు దళిత హక్కులపై మాట్లాడటం అత్యంత విచిత్రం.దళిత డాక్టర్ సుధాకర్ అవమానించబడినప్పుడు దళిత యువకుడిపై శిరోముండనం జరిగిపోయినప్పుడు పులివెందులలో దళిత మహిళ హత్యకు గురైనప్పుడు దళితుల భూములు అక్రమంగా కబ్జా చేసినప్పుడు ఎస్సీ కార్పొరేషన్‌లోని 27 పథకాలను నిలిపివేసినప్పుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు తొలగించినప్పుడు అప్పుడు ఈ నాయకులు ఎందుకు నోరు మెదపలేదు?వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో జరిగిన అన్యాయాలు రాష్ట్రంలోని ప్రతి దళితుడికి తెలిసిన విషయమే. అందుకే ప్రజలు ఆ పార్టీని తిరస్కరించి కేవలం 11 ఎమ్మెల్యే స్థానాలకు పరిమితం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం దళితులపై జరిగిన దాడులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేస్తున్నది. న్యాయం చేసే ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి ఎవరికీ అర్హత ఉండదు. దళితునిపై దాడి చేసి డోర్ డెలివరీ ఇచ్చిన ఎమ్మెల్సీపై కూడా కఠిన చర్యలు తీసుకోలేని వైయస్సార్ సీపీ నాయకులు ఇక నైతిక ఉపదేశాలు చేయడం అవసరం లేదు.తెలుగుదేశం పార్టీ లేదా కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే దళిత సంఘాలు తగిన సమాధానం ఇస్తాయి. చింతకొమ్మదిన్నెలో కొందరు స్వప్రయోజనాల కోసం పని చేస్తున్నారని మేము పరిశీలిస్తున్నాము.దళితుల హక్కుల విషయంలో ఎవరైనా అడ్డుగా వచ్చినా మౌనంగా ఉండబోమని ఎస్సీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.

# స్లాట్ బుకింగ్ సమాచారం మొబైల్‌కు - రైతులకు కలెక్టర్ భరోసా



**బాపట్ల నవంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ధాన్యం సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిగా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించామని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవా తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జరిపిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గ్రేడ్%-%ఎ వరి క్వింటాకు రూ.2,389, సాధారణ రకానికి రూ.2,369గా ప్రభుత్వం మద్దతు ధరను నిర్ణయించినట్లు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే క్వింటాకు రూ.69 పెరిగిందని, రైతులకు ఇది ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. బాపట్ల జిల్లాలో 2.91 లక్షల ఎకరాల్లో 1.66 లక్షల మంది రైతులు సాగు చేసినట్లు వివరించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. జిల్లాలో ఇప్పటికే 117 ఆర్‌ఎస్‌కే కేంద్రాలు ప్రారంభించామని, రైతులు ముందుగా ఆర్‌ఎస్‌కేలో పేర్లు నమోదు చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసిన రైతులకు తెలుగులోనే సమయం, తేదీ సమాచారం మొబైల్‌కు పంపబడుతుంది. పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో పరిశీలన జరుగుతుందని, కాలపట్టిక ప్రకారం మాత్రమే ధాన్యం తీసుకురావాలని సూచించారు. రైతుల సౌలభ్యం కోసం సేకరణ సిబ్బందికి మూడు విడతల్లో శిక్షణ ఇచ్చామని, ఎలాంటి సమస్యలు ఉన్నా టోల్‌ఫ్రీ నెంబర్ 1967 లేదా కంట్రోల్ రూమ్ 77028 06804కు సమాచారం ఇవ్వాలని చెప్పారు. 24వ తేదీ నుంచి వర్షాలు ఉండే అవకాశం ఉండటంతో ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలు విస్తృతంగా అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లా సంయుక్త కలెక్టర్ భావన విశిష్ట మాట్లాడుతూ, ఆర్‌ఎస్‌కేలో పేర్లు నమోదు చేసుకున్న రైతులకు ముందుగా టోకెన్లు జారీ చేసి సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు . స్లాట్ బుక్ చేసుకోవడానికి 73373 59375 నెంబర్‌కు వాట్సాప్‌లో హాయ్ అని పంపితే చాలని తెలిపారు. ధాన్యం 17 పర్సెంట్ కన్నా తక్కువ తేమతో ఉండాలని, అవసరమైతే ఎండలో ఆరబెట్టుకోవాలని రైతులకు సూచించారు. ధాన్యం రవాణా ఛార్జీలన్నీ ప్రభుత్వమే భరిస్తుందని, 1,200 వాహనాలు అవసరమవుతాయని, 450 ఇప్పటికే నమోదు అయినట్లు తెలిపారు. 2.50 లక్షల గోనె సంచులు సిద్ధంగా ఉన్నాయని, మిల్లర్ల వద్ద మరో 10 లక్షల సంచులు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో ఎఫ్‌టిఓ జెనరేట్ అయిన తర్వాత 2448 గంటలలో రైతుల బ్యాంకు ఖాతాల్లోనే డబ్బు జమకానుందని కలెక్టర్ స్పష్టంచేశారు.

## డబుల్స్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రధమ స్థానంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస డిగ్రీ కళాశాల విద్యార్థులు



**దువ్వూరు,నవంబర్ 22 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం పుల్లారెడ్డి పేటలో స్థానిక శ్రీ లక్ష్మి శ్రీనివాస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు యోగి వేమన విశ్వవిద్యాలయం కళాశాల డబుల్ బ్యాడ్మింటన్ పోటీలలో ప్రధమ స్థానంలో గెలుపొందారు.విద్యార్థులు సిద్ధార్థ ,మహమ్మద్ సోహైల్ ను కళాశాల కరస్పాండెంట్ ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ రామచంద్ర రెడ్డి ,మల్లేశ్వర రెడ్డి ,వీరా రెడ్డి,శ్రీలతా దేవి మరియు గురివిరెడ్డి లు,కళాశాల అధ్యాపకులు అభినందించారు.కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కన్నయ్య హర్షం వ్యక్తం చేశారు.

## త్వరితగతిన ఆవాస్ ప్లస్ హౌసింగ్ సర్వే పూర్తి కావాలి



**ఆళ్లగడ్డ నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మండల ప్రత్యేక అధికారి ఆవాస్ ప్లస్ హౌసింగ్ సంబంధించి సర్వేకు సంబంధించి 30వ తేదీ లోపల పూర్తి చేయవలసిందిగా సంబంధిత సచివాలయం వారిగా ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఆదేశాలు జారీ చేసి చేయడం జరిగింది.ఫీల్డ్ విజిట్లో తనిఖీ చేసి తగిన సూచనలు ఇవ్వడం జరిగినది. అలాగే సచివాలయంలో తనిఖీలో భాగంగా పెండింగు లో ఉన్న సర్వేలు త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా బాచేపల్లి, మర్రిపల్లి, ఆర్ కృష్ణాపురం, కోటకందుకూరు గ్రామాలు మరియు ఆధార్ సెంటర్ కూడా తనిఖీ చేయడం జరిగినది.

## చెడు నడతలపై జిల్లా పోలీస్ డేగ కన్ను

౦ రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**బాపట్ల నవంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల జిల్లా వ్యాప్తంగా రౌడీ షీటర్లు, పాత నేరస్తులపై కఠిన నిఘా కొనసాగుతున్నట్టు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. శనివారం జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో చెడు నడత కలిగిన వ్యక్తులు, పాత నేరస్తులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గతంలో నేరాలకు పాల్పడిన వారిలో చాలామంది చిన్న తప్పులో పెద్ద మూల్యం చెల్లించుకుని శిక్షలు అనుభవించారని, ఇకపై వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాల్సిన అవసరం ఉందని సూచించారు. రౌడీషీటర్ల కదలికలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, మళ్లీ నేరం చేయాలనే ప్రయత్నం చేసినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే పీడీ చట్టం కూడా వినియోగించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ విభాగం అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుంటోందని ఎస్పీ తెలిపారు. సమాజంలో మార్పు కోరుకునే వారికి పోలీస్ విభాగం పూర్తి సహకారం అందిస్తుందని పేర్కొన్నారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు పర్యటన





**కాకినాడ జిల్లా నవంబర్ 22 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** మరియ్య గారి నూతన మార్ట్ షాప్ ప్రారంఉత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు శ్రీ ముదునూరి మురళికృష్ణరాజు ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన అంబటి భీమరాజు కుమార్తె మరియ్య గారు జగనన్న కాలనీ దగ్గర నూతన మార్ట్ షాపు మురళిరాజు లి చేతుల మీదగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ధర్మవరం సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,ఎంపీటీసీ నానిపల్లి చంటి ,కోలా తాతబాబు ,బొల్లు నాగేశ్వరరావు ,జువ్వల దొరబాబు ,పోకనాటి వెంకటేశ్వరరావు ,అంబటి భీమరాజు ,అంబటి గణేష్ ,అంబటి రవికిషోర్ ,బోడ భాను ,మరియ్య కుటుంబ సభ్యులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మెయిన్స్ లో అర్హత సాధించి సెలెక్ట్ అయిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలి

- డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని.




**బద్వేల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్రంలో గత ప్రభుత్వం ఇచ్చిన 6000 కానిస్టేబుల్ పోస్టులలో ప్రిలిమ్స్ పాసై మెయిన్స్ లో అర్హత సాధించి ఉద్యోగాల కోసం వేచి చూస్తున్న కానిస్టేబుల్ అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలని జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని డిమాండ్ చేసారు. శనివారం నాడు అట్లూరు మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ... గత ప్రభుత్వం ప్రారంభంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు 6000 ఉద్యోగాలకు భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చింది.తర్వాత 2023లో జూన్ లో ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించిందని ఈ పరీక్షకు నిరుద్యోగులు భారీగా 4లక్షల 49 వేల మంది రాసారు అన్నారు. తద్వారా అందులో 95 వేల మంది పై పరీక్షకు అర్హత సాధించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలలో కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేసే బాధ్యత మాది అని హామీ ఇచ్చిందని ఎన్నికలలో భారీగా గెలిచిందని అన్నారు.ఈ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కూడా అనేక పోరాట ఫలితంగా జనవరి,ఫిబ్రవరి నెలలో ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించి జూన్ లో మెయిన్స్ పరీక్షలను నిర్వహించిందని 42000 మంది హాజరు అయ్యారని అన్నారు.తద్వారా 6000 మంది పోస్టులకు మెయిన్స్ లో అర్హత సాధించారని అన్నారు.వీరికి ఆగస్టు లో రిజల్ట్స్ కూడా వదిలారు అన్నారు.మెడికల్ పరీక్షలు నిర్వహించి పోస్టింగ్ ఇవ్వడంలో ప్రభుత్వం తస్కారం చేస్తుందని అన్నారు. కానిస్టేబుల్ మెయిన్స్ లో అర్హత సాధించి పోస్టింగ్ కోసం ఎదురు చూస్తున్నారు అన్నారు.వారు వేరే ఉద్యోగానికి వెళ్లలేక,ఉన్నది వదులుకోలేక సతమతం అవుతూ మానసిక వ్యధ చెందుతున్నారు అన్నారు.కానీ ప్రభుత్వం ఈ కానిస్టేబుల్ ఉద్యోగాలు పోస్టింగ్ ఇస్తుందా లేదా అని క్లారిటీ ఇవ్వడం లేదన్నారు.కానీ లోకేష్ గారు మళ్ళీ కొత్తగా నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని చెబుతున్నారని అన్నారు.ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పారని కానీ ఆ హామీ అమలు కాలేదని అన్నారు.ప్రభుత్వ శాఖలో పోస్టులు చాలా ఖాళీలు ఉన్నాయని వాటిని భర్తీ చేయాలని అన్నారు.కావున ఇప్పటికైన కానిస్టేబుల్ మెయిన్స్ లో అర్హత సాధించి సెలెక్ట్ అయిన అభ్యర్థులకు ట్రైనింగ్ ఇచ్చి పోస్టింగ్ ఇవ్వాలని గా డిమాండ్ చేస్తున్నామని లేకుంటే నిరుద్యోగ అభ్యర్థుల పక్షాన నిలబడి పోరాటం చేస్తామని అన్నారు.

## జైల్లో దస్తగిరిని బెదిరించిన ఘటన.. జైలు అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం

వైద్య శిబిరం పేరుతో నిందితుడి కుమారుడికి జైలులోకి అనుమతి

ముగ్గురు అధికారులపై విచారణకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం




**నవంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాప్ రిపోర్టర్** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో అప్రూవర్‌గా మారిన షేక్ దస్తగిరిని జైల్లో బెదిరించిన ఘటనకు సంబంధించి, నాటి కడప జైలు అధికారులపై రాష్ట్ర ప్రభుత్వం క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. విధి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం వహించారని, దుష్ప్రవర్తనకు పాల్పడ్డారనే ఆరోపణలపై నాటి సూపరింటెండెంట్ ఐఎన్‌హెచ్ ప్రకాశ్, డిప్యూటీ సూపరింటెండెంట్ కె.జవహర్‌బాబు, డీసీఎస్ డాక్టర్ జి.పుష్పలతపై విచారణకు ఆదేశించింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనపై విచారణాధికారిగా కోస్తాంధ్ర రీజియన్ జైళ్ల శాఖ డీఐజీ ఎంఆర్ రవికిరణ్‌ను, ప్రభుత్వ తరఫున ప్రెజెంటింగ్ అధికారిగా రాజమహేంద్రవరం జైలు సూపరింటెండెంట్ రాహుల్‌ను నియమించారు. మూడు నెలల్లోగా విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వివేకా హత్య కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరిని, మరో కేసులో భాగంగా 2023 అక్టోబరు 31న కడప కేంద్ర కారాగారానికి తరలించారు. ఆ తర్వాత నవంబరు 28న జైలులో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ముసుగులో వివేకా హత్య కేసు నిందితుడు దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడైన డాక్టర్ చైతన్యరెడ్డిని జైల్లోకి అనుమతించారు. ఈ సమయంలోనే చైతన్యరెడ్డి.. దస్తగిరిని బెదిరించినట్లు ఈ ఏడాది ఫిబ్రవరిలో కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఐఎన్‌హెచ్ ప్రకాశ్ నెల్లూరులోని ఏపీ స్టార్స్‌లో, జవహర్‌బాబు విశాఖపట్నం కేంద్ర కారాగారంలో, డాక్టర్ పుష్పలత కడప జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్నారు.

## వైద్య, విద్య ప్రైవేటీకరణ అన్యాయం, కోటి సంతకాలతో పోరాడుతాం.



**శిరివెళ్ల నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి( నాని), గంగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల సూచనల మేరకు ప్రభుత్వ వైద్య కళాశాలలను చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసి నిరుపేద విద్యార్థులకు వైద్య, విద్యను అందకుండా చేసిందని వైఎస్ఆర్సిపి నాయకులు హుస్సేన్ రెడ్డి, రాజారెడ్డి, నరసింహారెడ్డి, తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ ప్రభుత్వంపై కోటీ సంతకాలతో పోరాడుతామని శిరివెళ్ల మండల పరిధిలోని గుంప్రమానుదిన్నె గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.

## దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు.



**శిరివెళ్ల నవంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్** శిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో ఆదివారం ఉదయం నవంబర్ 23న భగవాన్ సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నట్లు దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఏ. నాగమల్లేశ్వర రెడ్డి తెలియజేశారు. శ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా గారి శత జయంతి జన్మ దినోత్సవ వేడుకలలో భాగంగా కోటపాడు గ్రామంలోని పురవీధుల గుండా సత్య సాయి బాబా స్వామి వారి చిత్రపటాన్ని నగర సంకీర్తన మధ్య ఊరేగిస్తున్నట్లు నాగ మల్లేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక్ష దైవం అయినటువంటి పుట్టపర్తి భగవాన్ సత్యసాయి బాబా అంతర్జాతీయ స్థాయిలో కలియుగంలోని ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా తన లీల ద్వారా అద్భుతాలు చూపించారని సత్య సాయి బాబా బోధనలు, సేవా తత్వం, మానవత్వపు విలువలు యువతకు ప్రేరణగా ఉంటాయని,అభివృద్ధికి సైతం వెలకట్టలేని సహాయం చేసిన మానవ రూపంలో ఉన్న దైవం అని ఆధ్యాత్మిక ధోరణిలో వెల్లడించారు.సత్యసాయి శ్రీనివాస్ ట్రస్ట్ ద్వారా సకల మానవాళికి ఎంతోమందికి సేవా సహకార అందించారని మహా శక్తి స్వరూరూపులు ప్రేమ శాంతి సహనం ప్రపంచ దేశాలకు విస్తరించిన భగవాను సత్యసాయిబాబా గారి జన్మదిన వేడుకలు నేడు జరుపుకోవడం ఒక అదృష్టంగా భావిస్తున్నట్లు నాగమల్లేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. భగవాన్ సత్యసాయి బాబా గారి శతాజయంతి ఉత్సవాల సందర్భంగా 50 మంది విద్యార్థిని విద్యార్థులకు దానధర్మ ట్రస్టు ద్వారా నోటు పుస్తకాలు మరియు పెన్నులు పెన్సిళ్లు పలకలు పంపిణీ చేసి మానవతా హృదయాన్ని చాటుకున్నారు.

# కార్మిక హక్కులను హరిస్తే సహించం

సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు.



**బద్వేల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల అమలుకై కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చూపించుకుందన్నారు. గతంలో 100 మంది పనిచేసే పరిశ్రమల మూసివేతకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండే చట్టం స్థానంలో నూతన లేబర్ కోడ్ లలో 300 మంది లోపు పనిచేసే పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా లే ఆఫ్, లాక్ ఔట్ చేసి కార్మికుల వేతన బేరసారాల సందర్భంగా పరిశ్రమ మూసివేసి కార్మికుల పోరాటాలను నిరుగార్చేందుకు సహకరిస్తాయని విమర్శించారు. ప్రమాదాల సందర్భంగా ప్రిన్సిపల్ ఎంప్లాయర్ అయిన యజమానికి పరిహారం చెల్లించే భాధ్యత నుండి తీసివేసిందని, ఆన్ లైన్ యాప్స్ లో పనిచేసే గిగ్ వర్కర్స్, కోటి మంది పనిచేసే ప్రభుత్వ స్కీం వర్కర్లను కార్మికుల నిర్వచనం నుండి లేబర్ కోడ్లు తొలగించాయని, అన్ని చట్టాలు అమలు చేస్తున్నట్లు యజమాని సొంత పూచీకత్తు ఇస్తే ఎటువంటి చెకింగ్ చేయకుండా చట్టం చేసారని, ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మరతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటానికి సిద్ధపడాలని కార్మికులకు పిలుపునిస్తూ ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలుకై జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో కార్మిక వర్గం ఏకమై ఉద్యమించవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని, యూనియన్ పట్టణ అధ్యక్షుడు నాగరపు సత్యరాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడు దియ్యాల హరి, ఉపాధ్యక్షురాలు దియ్యాల దేవమ్మ, కమిటీ సభ్యులు గడ్డం కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి మందిరంలో వైభవంగా శత వర్ష జయంతి ఉత్సవాలు

– ఘనంగా సామూహిక సత్యన్నారాయణ స్వామి వ్రతాలు




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ భగవాన్ సత్యసాయి సేవా మందిరంలో బాబా వారి శత వర్ష జయంతి ఉత్సవాలు సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. 18 వ తేదీ నుండి 23 వ తేదీ వరకు పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను సేవా సమితి అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ మేరకు శనివారం నాడు పురోహితులు కూనపులి రామకృష్ణ శర్మ వేదమంత్రాలతో సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 23 వ తేదీ న సత్యసాయి మందిరంలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.


## ఉపాధ్యాయురాలిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్

సిపిఐ నాయకుడు టి.ఎల్. వెంకటేష్



**పీలేరు నవంబర్ 22 ప్రజా జ్యోతి** పీలేరు అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయురాలు పరిమళ విద్యార్థినిల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలపై, ఆమెపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్. వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన పీలేరు సబ్ ఇన్స్పెక్టర్ లోకేష్‌కు వినతిపత్రం సమర్పించారు. విద్యార్థినిలను అసభ్యకరంగా ప్రేరేపించే విధంగా మాట్లాడుతూ, మైనర్ బాలికలపై ప్రభావం చూపుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై లోకేష్ మాట్లాడుతూ, "బాధితులు అధికారికంగా ఫిర్యాదు చేస్తే వెంటనే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాల్సిన ఉపాధ్యాయులే ఈ విధంగా ప్రవర్తించడం ఆందోళన కలిగించే విషయమని చెప్పారు. ఆ ఉపాధ్యాయురాలి గత రికార్డులపై కూడా విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, విద్యార్థినిలకు కౌన్సిలింగ్ ఏర్పాటు చేసి వారి భవిష్యత్తును రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆర్డీవో చంద్రమోహన్



**బద్వేల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** శనివారం నాడు బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ రైతు సేవ కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు ఈ ఖరిఫ్ సీజన్ 2025 -26ను దృష్టిలో ఉంచుకొని, పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్ల 1 గ్రామ రైతు సేవా కేంద్రం మరియు కలసపాడు మండలములోని చింతలపల్లి రైతు సేవా కేంద్రం కొనుగోలు కేంద్రాలను పోరుమామిళ్ల వ్యవసాయ సంచాలకులు మురళీధర్ రెడ్డి గారితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ బద్వేల్ రెవెన్యూ డివిజనల్ పరిధిలోని ఆరు మండలాల్లో ఈ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అవి మైదుకూరు మండలం నందలి శివపురం రైతు సేవా కేంద్రం, బ్రహ్మంగారిమఠం మండలంలోని చౌదరి వారి పల్లి సచివాలయం నందు కొనుగోలు కేంద్రం, కలసపాడు మండలం చింతలపల్లి రైతు సేవా కేంద్రం, పోరుమామిళ్ల మండలము లోని పోరుమామిళ్ల-1 రైతు సేవా కేంద్రం, బి.కోడూర్ మండలములోని బి.కోడూర్ రైతు సేవ కేంద్రం, కాశినాయన మండలము లోని ఇటుగుల్లపాడు రైతు సేవ కేంద్రంలలో ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగులు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం పంట వున్న ధాన్యంను కనీస మద్దతు ధర కన్నా తక్కువకు ఏ రైతు అమ్ముకోవలసిన అవసరం లేదు అని రైతు సమక్షం లోనే అదే గ్రామంలో ధాన్యం కొనుగోలు చేస్తారని చెప్పారు. గ్రేడ్-1 ధాన్యంను క్వింటాల్ కు రూ. 2,389 సాధారణ రకం ధాన్యంను క్వింటాల్ కు రూ. 2,369 చొప్పున చెల్లించి కొనుగోలు చేస్తారు. ధాన్యం కొనుగోలు చేసే సిబ్బందికి తగిన సూచనలు జారి చేయడం జరిగినది. కాబట్టి రైతులు ఎవ్వరు కూడా అధైర్య పడకుండా ధాన్యంను ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని కోరారు. ధాన్యం విక్రయాలలో రైతులకు ఎటువంటి ఇబ్బద్దులు ఎదురైనా జిల్లా కేంద్రంలో మరియు పౌరసరఫరాల సంస్థ కార్యాలయములో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1967ను సంప్రధించాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉదయం 8 గంటల నుండి సాయత్రం 7 గంటల వరకు పని చేస్తాయి అని చెప్పారు.ఈ కార్యక్రమములో పోరుమామిళ్ల కలసపాడు మండల తహసిల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రం విడుదల చేసిన నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే ఉపసంహరించుకోవాలి

– ఏఐటీయూసీ



**బద్వేల్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్)** లేబర్ చట్టాలను కుదిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసిన లేబర్ కోట్ చట్టాన్ని రద్దు చేసి ఉపసంహరించుకోకపోతే కార్మిక ఆగ్రహాన్ని చవి చూడక తప్పదని ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ హెచ్చరించారు, ఈరోజు ఉదయం మున్సిపల్ కార్మికుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు స్వాతంత్రానికి పూర్వం నుండి అనేక పోరాటాలు నిర్వహించి ప్రాణాలు సైతం కోల్పోయి సాధించుకున్న సుమారు 29 చట్టాలను కుదించి నిన్నటి దినం గెజిట్ విడుదల చేయడం దుర్మార్గమని ఇది కార్మికులకు శాపంల మారుతుందని తక్షణమే గెజిట్ను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున కార్మిక తిరుగుబాటులు మోడీ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఎదుర్కోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఎన్నికల్లో మాత్రం మాకు అధికారం ఇస్తే కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి ఉన్న కార్మికుల కడుపులు కొట్టడం దుర్మార్గమైన చర్య అని తక్షణమే విడుదల చేసిన గెజిట్ను రద్దుచేసి ఉపసంహరించాలని వారు కోరారు. కార్మికులకు సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసి 36 వేల వేతనాన్ని ఇవ్వాలని, పని గంటల పొడిగింపును రద్దుచేసి 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని కార్మికులకు మౌలిక సౌకర్యాలు ఉద్యోగ భద్రతను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరిని అవలంబిస్తే పెద్ద ఎత్తున తిరుగుబాటు తప్పదని కార్మిక ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురయ్య, శ్రీనివాసరాజు, బాబి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశు, నరసయ్య, నరసింహులు, నాగేంద్ర, వైవి రమణ, శీను, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చందోలు అగ్నిప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**బాపట్ల నవంబర్ 22 ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి** పిట్లవానిపాలెం మండలంలోని చందోలు గ్రామంలో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో షేక్ బాజీ బేగ్ ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర నష్టం సంభవించిన నేపథ్యంలో, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు శనివారం బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించారు. అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే అవసరమైన ఆర్థిక సహాయం అందజేసి, ప్రభుత్వం తరపున లభించే అన్ని పథకాల ద్వారా పూర్తిస్థాయి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అత్యవసరంగా జీవనావసరాలు, గృహోపకరణాలు పునరుద్ధరించేందుకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే , ఎటువంటి ఇబ్బంది వచ్చినా ప్రజలతోనే ఉంటానని, ఇలాంటి విపత్తులో ప్రభుత్వం పూర్తిగా అండగా నిలుస్తుందని తెలిపారు. గ్రామస్తులు అగ్ని ప్రమాదంపై చేసిన వివరాలను తెలుసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అగ్ని భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేగంగా వెళ్లడం ముఖ్యం కాదు,క్షేమంగా వెళ్లడం ముఖ్యం

రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమంలో – ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి



**దువ్వూరు, నవంబర్ 22 ( ప్రజా జ్యోతి )** కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు దువ్వూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం శనివారం దువ్వూరు మండల కేంద్రంలో ట్రైని ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్బంగా ట్రైని ఎస్ఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, అలా చేస్తే వారి తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,ఇది ప్రాణాలను కాపాడుతుందని వివరించారు.అతి వేగంగా, అతిగా లోడ్ చేసి వాహనాలు నడపడం ప్రమాదకరమని, దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని,డ్రంకెన్ డ్రైవ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేయాలని పోలీసులు కోరారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు వాహనదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## నవంబర్ 24న సిస్టం డిగ్రీ కళాశాల వద్ద మెగా జాబ్ మేళా




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రం స్థానిక సిస్టమ్ డిగ్రీ కళాశాల ఆవరణంలో ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవ తో నవంబర్ 24 సోమవారం నాడు మెగా జాబ్ మేళా జరగనున్నది. 10 వ తరగతి , ఇంటర్ ,డిగ్రీ చదివిన వారు ఈ జాబ్ మేళాకు అర్హులు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా ఈ జాబ్ మేళాను నిర్వహిస్తుంది. 16 కంపెనీలు పాల్గొని ,వీటి ద్వారా వివిధ విభాగాల్లో మొత్తం 635 ఖాళీలు భర్తీ చేయనున్నారు. జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు మూడు కాపీల రెజ్యూమే తీసుకురావాలని , మరింత సమాచారం కోసం 7569077449 ,9550967353 ను సంప్రదించాలని సిబ్బంది తెలిపారు.

## పైడిపాటి హనుమంతయ్య రూపొందించిన పుస్తకం ఆవిష్కరణ.



**కంబదూరు: నవంబర్ 22 (ప్రజా జ్యోతి) రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం లోని తిమ్మాపురం గ్రామంలో ఉన్న అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో, విశ్రాంతి ఉపాధ్యాయుడు, ఆ గ్రామస్తుడు పైడిపాటి హనుమంతయ్య రూపొందించిన , ఆ గ్రామ సేవామందిరపు పుస్తకాన్ని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులతో కలసి శనివారం ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా అతన్ని ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



## బుల్లితెర నుంచి యూట్యూబ్‌కి.. మళ్లీ ప్రేక్షకుల ముందుకి అమృతం సీరియల్

తెలుగు టీవీ చరిత్రలో ఐకానిక్‌గా నిలిచిన కామెడీ సిట్‌కామ్ 'అమృతం' ప్రసారమై ఇటీవలే 24 ఏండ్లు పూర్తి చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ఈ సీరియల్‌ను మళ్లీ ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు నిర్వాహకులు. యూట్యూబ్ వేదికగా అమృతం అనే ఛానల్ పేరుతో ఈ సిట్‌కామ్‌ని రీమాస్టర్డ్ వెర్షన్‌లో అందుబాటులోకి తీసుకువస్తున్నారు. నవంబర్ 24 నుంచి ప్రతిరోజు రెండు ఎపిసోడ్‌లను యూట్యూబ్ వేదికగా వదలనున్నట్లు టీమ్ పంచుకుంది. ఇక ఈ సీరియల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 2001 నవంబర్ 18న జెమిని టీవీలో ప్రారంభమైన ఈ సిట్‌కామ్ 2007 నవంబర్ 18 వరకు విజయవంతంగా ప్రసారమైంది. ఆరు సంవత్సరాలలో దాదాపు 313 ఎపిసోడ్‌లతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించింది. ప్రముఖ నిర్మాత, రచయిత గుణ్ణం గంగరాజు ఈ హాస్య ధారావాహికను సృష్టించి, నిర్మించగా.. అమృతం పాత్రలో శివాజీ రాజా, నరేష్, హర్షవర్ధన్ కాలానికి అనుగుణంగా నటించారు.




## ఓ అభిమాని నా గురించి ఓ పుస్తకం రాశాడు

రామ్‌పోతినేని, మహేష్ బాబు కాంబోలో రాబోతున్న లేటెస్ట్ మూవీ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. ఇందులో స్టార్ హీరో ఉపేంద్ర ప్రధాన పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక ఆయన ఫ్యాన్‌గా ఈ సినిమయాలో రామ్ పోతినేని కనిపించబోతున్నట్లు టాక్. హీరోయిన్‌గా భాగ్యశ్రీబోర్సే నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్, ట్రైలర్ అన్ని ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఈ సినిమా నవంబర్ 27న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, ప్రమోషన్స్ జోరు పెంచిన ఉపేంద్ర తన అభిమానుల గురించి చెప్పారు. మీ జీవితంలో ఎదురైన పిచ్చి అభిమాని ఎవరైనా ఉన్నారా? అని యాంకర్ అడగ్గా.. దానికి ఉపేంద్ర సమాధానమిస్తూ.. 'నా జీవితంలో చాలామంది అభిమానులు ఉన్నారు. అందులో ఒకతను మురళి. నా సినిమాలన్నింటినీ పిచ్చిగా చూశాడు. తన పెళ్లికి కూడా రమ్మని పిలిస్తే.. పాతిక సంవత్సరాల క్రితం వెళ్లాను. నేను అది మాత్రమే ఆయన కోసం చేశాను. కానీ ఆయన నాకోసం ఇప్పటికీ ఏదో ఒకటి చేస్తూనే ఉంటాడు. నా పుట్టినరోజు వస్తే చాలు బ్యానర్లు కట్టి హడావిడి సృష్టిస్తాడు. అంతేకాకుండా వంద కిలోల పువ్వులు తీసుకొచ్చి పూలాభిషేకం చేస్తాడు. నేను ఏమైనా అంటే మీరు ఏమి మాట్లాడకండి.. సైలెంట్ కూర్చోండి ఇది మాకు పండగ అని అంటాడు. అలాగే ఒక అబ్బాయి నా గురించి పుస్తకం రాశాడు. నా ఏ సినిమా చూసి ఒక అబ్బాయి కంప్లీట్ డిప్రెషన్ నుంచి బయటకు వచ్చాడని చెప్పాడు. అంతేకాకుండా పదేళ్లపాటు ఎవ్వరితో మాట్లాడలేదట. ఇలాంటి వారు మంది ఉన్నారు. వారి ప్రేమను నేను ఏమ్ ఇచ్చి రుణం తీర్చుకోను" అని అన్నారు.

# చాంపియన్ నుంచి బిగ్ అప్డేట్

యంగ్ హీరో రోషన్, డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం కాంబినేషన్‌లో వస్తున్న మూవీ 'చాంపియన్'. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతోన్న ఈ చిత్రం నుంచి తాజాగా అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇందులో హీరోయిన్‌గా అనస్వర రాజన్ 'చంద్రకళ' పాత్రలో నటిస్తున్నట్లు టీమ్ ఇప్పటికే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఇక తాజాగా అనస్వరకు సంబంధించిన మరో పోస్టర్ రిలీజ్ చేస్తూ.. ఆమె పాత్రకు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్‌ను ఈనెల 22వ తేదీన రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టర్‌లో హీరోయిన్ పల్లెటూరి అమ్మాయిల లంగావోణిలో కనిపిస్తుండగా.. చాంపియన్ చిత్రంలో ఆమె పాత్ర ఎలా ఉండబోతుందో అనే క్యూరియాసిటీ నెటిజనులలో నెలకొంది. కాగా.. జీ స్టూడియోస్, స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై నిర్మిస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే వచ్చిన అప్డేట్స్ ఆకట్టుకోగా.. సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయింది. ఇక చాంపియన్ చిత్రం క్రిస్మస్ స్పెషల్‌గా డిసెంబర్ 25న థియేటర్స్‌లో విడుదల కానుంది.





# ఆ సినిమాతో నన్ను ఓ నటిగా చూశారు.. రాశీఖన్నా కామెంట్స్ వైరల్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మ రాశీఖన్నా (%ఝుంప్త్రఅఱ ఖష్త్రుఅఋ%). తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సినిమాలు చేస్తూ తనకంటూ ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది. ఓ వైపు స్టార్ యాక్టర్లు, మరోవైపు యంగ్ హీరోలతో సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ వన్ ఆఫ్ ది మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఉస్తాద్ భగత్ సింగ్‌లో కీలక పాత్రలో నటిస్తోంది. ఇటీవలే తెలుసు కదా సినిమాలో మెరిసిన ఈ బ్యూటీ తన యాక్టింగ్‌తో అదరగొట్టేసింది. తాజాగా ఈ చిన్నది ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలు షేర్ చేసుకుంది. కొన్ని సినిమాలు ప్రేక్షకులు తనను చూసే, గుర్తించే విధానం మార్చేశాయని చెప్పింది. మద్రాస్ కేఫ్ జనాలు నన్ను ఓ యాక్టర్‌గా గుర్తించేలా చేసింది. కానీ ఈ మూవీ తర్వాత నేను అన్నీ కమర్షియల్ సినిమాలు చేశా. అయితే తొలిప్రేమ సినిమా నాకు పాజిటివ్ టర్న్(అనుకూలమైన మలుపు) అందించి.. జనాలు నాలోని టాలెంట్‌ను మరోసారి గుర్తించేలా చేసింది. తొలిప్రేమ చాలా మార్చేసింది. ఈ సినిమాతో జనాలు కేవలం నన్ను కమర్షియల్ ముఖంగా మాత్రమే చూడకుండా ఓ నటిగా చూడటం మొదలుపెట్టారంటూ చెప్పుకొచ్చింది. తొలిప్రేమ తనలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచేసిందని.. తెలుగులో క్యారెక్టర్ ఓరియెంటెడ్ రోల్స్‌లో నటించేలా ఉత్సాహాన్ని నింపిందని చెప్పింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.



## టాలీవుడ్ హీరో మంచు మనోజ్ కొత్త ప్రయాణం 'మోహన రాగ మ్యూజిక్' లాంచ్

టాలీవుడ్ నటుడు మంచు మనోజ్ తన కెరీర్‌లో కొత్త అధ్యాయాన్ని ఆరంభించారు. ఈసారి సినీ సెట్‌లో కాదు%ొ% సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టారు. ఆయన కొత్త మ్యూజిక్ లేబుల్ 'మోహన రాగ మ్యూజిక్' శనివారం అధికారికంగా లాంచ్ అయింది. చాలా ఏళ్లుగా తన మనసులో దాగి ఉన్న ఈ కల నేడు నెరవేరిందని మనోజ్ భావోద్వేగంగా వెల్లడించారు. ట్విటర్‌లో 'మోహన రాగ మ్యూజిక్' పేరుతో ఓ సరికొత్త సంగీత సంస్థను ప్రారంభించబోతున్నట్టు చెప్పుకొచ్చారు మంచు మనోజ్. మ్యూజిక్ అంటే తనకు ఎంతో ఇష్టమని%ొ% ఈ సంస్థ ద్వారా న్యూ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించనున్నట్లు చెప్పుకొచ్చాడు. 'లోకల్ హార్ట్స్, గ్లోబల్ బీట్' అంటూ క్యాప్షన్ ఇచ్చారు. సంగీతం ఎల్లప్పుడూ నా ఎస్కేప్. నా ఎక్స్‌ప్రెషన్, నా నిజం. ఈ రోజు ఆ జర్నీ డెవలప్ అవుతోంది. నా కొత్త ప్రపంచ మ్యూజిక్ వెంచర్ ఇంట్రడ్యూస్ చేస్తున్నాను. మోహన రాగ మ్యూజిక్%ొ% యంగ్ టాలెంట్, కరేజ్, నిర్భయమైన సృజనాత్మక కోసం నిర్మించాం అని మంచు మనోజ్ స్పష్టం చేశాడు. నటుడిగా ఎన్నో సినిమాల్లో తనకంటూ ప్రత్యేకమైన మార్క్ సంపాదించిన మనోజ్, సంగీతంపై కూడా మంచి పట్టు ఉన్న సంగతి చాలా మందికి తెలియదు. పోటుగాడు సినిమాలో "ప్యార్ మే పడిపోయా" పాటను స్వయంగా పాడారు. కరోనా సమయంలో విడుదల చేసిన "అంతా బాగుంటాం(డా" పాటకు విపరీతమైన స్పందన వచ్చింది అంతేకాదు పిస్తా పిస్తా, ఎన్నో ఎన్నో, ప్రాణం పోయే బాధ వంటి పాటలకు లిరిక్స్ కూడా రాశారు. అతని స్వరంలో ఉండే సహజమైన ఎమోషన్, సంగీతాన్ని వ్యక్తీకరించే తీరు ప్రత్యేకమని ఆయన అభిమానులు అప్పుడప్పుడూ చెబుతుంటారు. మనోజ్ తండ్రి డాక్టర్ మంచు మోహన్ బాబు, అన్న మంచు విష్ణు, అక్క లక్ష్మీ మంచు సినిమాలకు సంగీతం, యాక్షన్ విభాగాల్లో కూడా పనిచేసిన విషయాన్ని మనోజ్ గుర్తుచేశారు. హాలీవుడ్ చిత్రం కోసం సంగీత దర్శకుడు అచ్చు రాజమణితో కలిసి పనిచేయడం ఆయనకు మరో పెద్ద మైలురాయి.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com